AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 240 | శనివారం 4, మే 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# కరెంట్ కోతలు లేవు

## ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో కరెంట్ కోతలు లేనే లేవని, పీక్ డిమాండ్ లో కూడా నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేస్తుండగా బిఆర్ఎస్ నేతలు రాజకీయ పబ్బం గడుపు కోవడానికి అసత్య ప్రచారం చేయడాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు తప్పుపట్టారు.. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతదని అసెంబ్లీ ఎన్నికల ముందు బి ఆర్ ఎస్ నేతలు చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టి ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణ ప్రజలు తిరస్కరించిన బీఆర్ఎస్ పార్టీ నేతలకు మాత్రం ఇంకా బుద్ధి రాలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ లబ్దికోసం బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ పడితే అక్కడ వాళ్ల మీటింగ్లు, ప్రెస్మీట్లలో కరెంట్ కట్ అయినట్లు.. వాళ్లకు వాళ్లే నాటకాలు సృష్టిస్తున్నారని తెలిపారు.

వివరాలు 8లో..




## బిఆర్ఎస్‌కు మరో ఎదురుదెబ్బ

### ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నిక రద్దు ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు 50వేల జరిమానా కూడా విధింపు

భారత రాష్ట్ర సమితికి వరుసగా కష్టాలు కొనసాగుతున్నాయి. తాజాగా ఎమ్మెల్సీ దండె విఠల్ పై అనర్హతా వేటు పడింది. భారాస ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నికపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది.

వార్త 2లో



## కెసిఆర్ కాంగ్రెస్‌లో చేరడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకం
- సిఎం రేవంత్ దిగజారి మాట్లాడుతున్నారు
- బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమంటూ బాంబ్ పేల్చారు. హైదరాబాద్‌ను యూటీ చేయాలని కేటీఆర్ కలలు కంటున్నారంటూ విమర్శలు గుప్పించారు.

వార్త 2లో



## ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా

వార్త 2లో

## హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిని చేసే కుట్ర

- మళ్లీ రంగంలోకి దిగిన చంద్రబాబు
- కాంగ్రెస్ మాటున రాజకీయాలు
- దేవుడిపై ఒట్లు పెట్టి రేవంత్ మోసం
- కరీంనగర్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు



ఆరు గ్యారంటీల్లో ఒకటే ఇచ్చి ఐదు అమలు చేసినట్లు కాంగ్రెస్ నేతలు అబద్ధాలు చెబుతున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధాని చేయడానికి చంద్రబాబు లాంటి వాళ్లు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. వాళ్ల ఆటలు సాగకూడదంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. రేవంత్‌రెడ్డిని అడ్డం పెట్టుకుని బాబు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు.

వార్త 2లో



## వీడియో కాన్ఫరెన్స్ వద్దు నేరుగా విచారణకు హాజరవుతా : కవిత

వార్త 2లో



## దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయం.. మండిపడ్డ మంత్రి సీతక్క

వార్త 2లో



## భయపడకు.. పారిపోకు.. రాహుల్‌కు మోదీ కౌంటర్

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే అమేథీ స్థానాన్ని వీడి ఆయన.. రాయ్‌బరేలీ నుంచి పోటీకి సిద్ధం అయ్యారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఇవాళ జరిగిన ఓ సభలో మాట్లాడుతూ రాహుల్ గాంధీకి కౌంటర్ ఇచ్చారు.

వివరాలు 2లో..



## అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు ఐదుగురికి కండిషనల్ బెయిల్ మంజూరు

వార్త 2లో




## షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామనడం ఎన్నికల స్టంటే.. ఎంపీ ధర్మపురి అరవింద్

వార్త 2లో



## నా బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెలు వణుకుతున్నాయి : కేసీఆర్

వార్త 8లో

# బిఆర్ఎస్‌కు మరో ఎదురుదెబ్బ

**ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నిక రద్దు**

**ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు**

**50వేల జరిమానా కూడా విధింపు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారత రాష్ట్ర సమితికి వరుసగా కష్టాలు కొనసాగుతున్నాయి. తాజాగా ఎమ్మెల్సీ దండె విఠల్ పై అనర్హతా వేటు పడింది. భారాస ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నికపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీగా ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించింది. కాంగ్రెస్ నేత పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపి విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆయనకు రూ.50 వేల జరిమానా విధించింది. ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి భారాస ఎమ్మెల్సీగా 2022లో దండె విఠల్ ఎన్నికయ్యారు. అయితే, తాను నామినేషన్ ఉపసంహరించు కోలేదని, తన సంతకాలు ఫోర్జరీ చేశారని పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అప్పట్లోనే హైకోర్టును ఆశ్రయించారు. విఠల్ ఎన్నిక చెల్లదంటూ ప్రకటించాలని కోర్టును కోరారు. ఫోర్జరీని తేల్చేందుకు పత్రాలను కేంద్ర ఫోరెన్సిక్ లేబొరేటరికీ పంపించాలని కోరారు. అనంతరం దీనిపై ఇరుపక్షాల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ శుక్రవారం తీర్పు వెల్లడించింది.ఆదిలాబాద్ స్థానిక సంస్థల స్థానం నుంచి దండె విఠల్ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక చెల్లదని కాంగ్రెస్ నేత పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న హైకోర్టు దండె విఠల్ ఎన్నిక చెల్లదని తీర్పు ఇచ్చింది. 2021లో ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక జరిగింది. అప్పుడు బీఆర్ఎస్ అధికారిక అభ్యర్థిగా కేసీఆర్ దండె విఠల్ ను ఖరారు చేశారు. ఈ పేరుతో విబేధించిన అప్పటి బీఆర్ఎస్ నేత పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఇండిపెండెంట్ గా నామినేషన్ దాఖలు చేశారు. అయితే నామనేషన్ల ఉపసంహరణ సమయంలో ఆయన పేరుతో ఉపసంహరణ దరఖాస్తు వచ్చిందని చెప్పి.. ఆయన నామినేషన్ పత్రాలను ఉపసంహరిం చేశారు రిటర్నింగ్ అధికారి. కానీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తాను నామినేషన్ ఉపసంహరించు కోలేదని తన సంతకం ఫోర్జరీ చేసి.. ఉపసంహరించినట్లుగా ప్రకటించారని కోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘంగా విచారణ జరిపిన న్యాయస్థానం .. నామినేషన్ ఉపసంహరణ పత్రాలపై సంతకం పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డిది కాదని తేల్చి.. ఎన్నిక చెల్లదని తీర్పు ఇచ్చింది. 2021 ఎమ్మెల్సీ ఎన్నికల్లో దండె విఠల్ ఏకపక్ష విజయం సాధించారు. ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీ చేసి 667 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.మొత్తం ఓట్లలో దండే విఠల్ 742 ఓట్లశాతం తెచ్చుకున్నారు. ఆదిలాబాద్ లో మొత్తం ఓట్లు 860. అందులో చెల్లిన ఓట్లు 810, చెల్లని ఓట్లు 45 ఉన్నాయి. స్వతంత్ర అభ్యర్థి పెందూరి పుష్పరాణి 75 ఓట్లకే పరిమితమయ్యారు. పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి నామినేషన్ ఉపసంహరణతో అసలు వివాదం ప్రారంభమయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన గెలిచిన ఇద్దరు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేయడంతో వారి స్థానంలో ఎన్నికలు జరుగుతున్నాయి. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఇప్పటికే పూర్తయింది. కోడ్ కారణగా కౌంటింగ్ వాయిదా పడింది. వరంగల్, నల్లగొండష ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి నోటిఫికేషన్ వచ్చింది. రెండో తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నారు. కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఇంకా అభ్యర్థులను ఖరారు చేయలేదు.

# వీడియో కాన్ఫరెన్స్ వద్దు

## నేరుగా విచారణకు హాజరవుతా : కవిత

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత జ్యూడీషియల్ కస్టడీ మే 7వ తేదీతో ముగియనుంది. దీంతో ఆమెను అధికారులు కోర్టు ముందు హాజరుపరచనున్నారు. అయితే, తనను కోర్టుకు నేరుగా హాజరుపరచాలని.. వీడియో కాన్ఫరెన్స్ వద్దని కోర్టును కవిత కోరారు. ఈ మేరకు కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత విచారణ ఖైదీగా తీహార్ జైల్లో జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే, గతంలో కస్టడీ ముగిసినప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను అధికారులు కోర్టు ధర్మాసనం ఎదుట హాజరుపరిచారు . ఇప్పుడు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరుపరిచే అవకాశం ఉంది. దీంతో.. ఈ విచారణకు నేరుగా హాజరుపరచాలని కోరుతూ కోర్టు అప్లికేషన్ పెట్టుకున్నారు. ఈ కేసులో కవిత అరెస్టైనప్పటి నుంచి నాలుగుసార్లు కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ధర్మాసనం పొడించింది. కోర్టుకు హాజరైన సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసే అవకాశం ఏర్పడింది. అయితే, గతంలో కోర్టులో విచారణకు హాజరైన కవిత.. మీడియాతో మాట్లాడారు. ఈ చర్యపై ట్రయల్ కోర్టు జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తదుపరి విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు అధికారులు. కానీ, ఈసారి అలా చేయబోనని.. తనను నేరుగా కోర్టుకు హాజరుపరచాలని కోర్టును కోరారు ఎమ్మెల్సీ కవిత. మరి దీనిపై న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే తెలియాలి.

# అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు

## ఐదుగురికి కండిషనల్ బెయిల్ మంజూరు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఐదుగురు నిందితులకు బెయిల్ మంజూరు అయ్యింది. ఈకేసులో టీపీసీసీ సోషల్ మీడియా టీమ్ మెంబర్స్ పెండ్యాల వంశీకృష్ణ, మన్నె సతీష్, నవీన్, ఆస్మా తస్లీమ్, గీతలను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను ఈరోజు నాంపల్లి కోర్టులో హాజరుపర్చరగా.. వారికి కోర్టు కండిషనల్ బెయిల్ మంజూరు చేసింది. పది వేల పూచీకత్తుతో బెయిల్ మంజూరు అయ్యింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు నిందితులు ప్రతీ సోమ, శుక్ర వారాలు కేసు ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్స్ ముందు హాజరు కావాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు హైదరాబాద్‌లోనే మకాం వేశారు. హస్తిన పోలీసులు నిన్నటి నుంచి హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. హైదరాబాద్ పోలీసుల అదుపులో ఉన్న ఐదుగురిని అరెస్ట్ చేయాలని ఢిల్లీ పోలీసులు చూస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రాత్రంతా విచారించారు. ఫేక్ వీడియో కి సంబంధించిన కంప్యూటర్లు, హార్డిస్కులు, పెన్ డ్రైవ్‌ను హైదరాబాద్ పోలీసులు సీజ్ చేశారు.

# ఓటుకు నోటు కేసు

# విచారణ వాయిదా

**జూలై చివరి వారానికి వాయిదా వేసిన సుప్రీం**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను జూలై చివరి వారంలో నిర్వహిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఓటుకి నోటు కేసు విచారణను మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలన్న పిటిషన్‌పై కౌంటర్‌ను సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం ఫైల్ చేయలేదు. గత విచారణ సందర్భంగా రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం, ప్రతివాదులకు కౌంటర్ దాఖలు చేయాలని అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ ఫైల్ చేయకపోవడంతో కేసు విచారణ వాయిదా పడింది. ఓటుకి నోటు కేసు విచారణ మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ వేశారు. న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసు విచారణ తెలంగాణలో కాకుండా మధ్యప్రదేశ్‌లో జరిగేలా బదిలీ చేయాలని ఈ ఏడాది జనవరి 31న బీఆర్ఎస్ నేతలు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మహ్మద్ అలీ, కల్వకుంట్ల సంజయ్‌లు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. గత విచారణ సందర్భంగా ప్రతివాదులుగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆ సమయంలో ఆదేశించింది. కాగా, విచారణ సందర్భంగా దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉండగా మధ్యప్రదేశ్ కు మాత్రమే ఎందుకు మార్చాలని పిటిషనర్ల తరుపు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది.

# కెసిఆర్ కాంగ్రెస్‌లో చేరడం ఖాయం

**కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకం**

**సిఎం రేవంత్ దిగజారి మాట్లాడుతున్నారు**

**బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమంటూ బాంబ్ పేల్చారు. హైదరాబాద్‌ను యూటీ చేయాలని కేటీఆర్ కలలు కంటున్నారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకమని అన్నారు. వెనుకబడిన వర్గాల వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని అంబేద్కర్ చెప్తే.. ముస్లిం రిజర్వేషన్లను తెరపైకి తెచ్చారన్నారు. రిజర్వేషన్ల గురించి మాట్లాడితే కాంగ్రెస్ అంబేద్కర్‌ను అవమానించిందని విమర్శించారు. కులాల పేరు మీద రిజర్వేషన్లు వద్దనేది రాజీవ్ గాంధీ వాదనన్నారు. రేవంత్ రెడ్డి ది కాంగ్రెస్ బ్లడ్ కాదని.. రేవంత్ కాంగ్రెస్ నేతలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ముస్లింలకు రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేస్తే.. సుప్రీం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారన్నారు. కేసీఆర్ గతంలో ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పారని గుర్తుచేశారు. కేసీఆర్‌కు ఎలాంటి గతి పట్టిందో అదే గతి రేవంత్ రెడ్డికి పడుతుందని వ్యాఖ్యలు చేశారు. మోదీ మూడోసారి ప్రధాని అవుతారని రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గాడిద గుడ్డు కాదు... పాము గుడ్డు గుర్తు కాంగ్రెస్‌కు ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేయించాలంటూ సెటైర్ విసిరారు. ప్రధాని మోదీ గురించి మాట్లాడేందుకు కేటీఆర్‌కు సిగ్గు ఉండాలన్నారు. ఎన్నికల్లో గెలవమన్న భయంతోనే సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ పోటీ చేయడం లేదని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు.లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అబద్ధాలతో అడ్డదారులు తొక్కుతోందని లక్ష్మణ్ విమర్శించారు. లాగైనా గెలవాలని.. హస్తం నేతలు వర్గాల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి దిగజారుడు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్లపై కావాలనే ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు అవమానించిందన్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక అంబేద్కర్‌కు గౌరవం పెంచిందన్నారు. దళితులు, ఆదివాసీలకు అధికారం అందించిన ఘనత తమ పార్టీకే దక్కిందని చెప్పారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసును నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ యూటీ కావాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరుకుంటున్నారని లక్ష్మణ్ విమర్శించారు.

# హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిని చేసే కుట్ర

**మళ్లీ రంగంలోకి దిగిన చంద్రబాబు**

**కాంగ్రెస్ మాటున రాజకీయాలు**

**దేవుడిపై ఒట్లు పెట్టి**

**రేవంత్ మోసం**

**కరీంనగర్ ప్రచారంలో**

**హరీష్ రావు విమర్శలు**

**హుస్నాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆరు గ్యారంటీల్లో ఒకటే ఇచ్చి ఐదు అమలు చేసినట్లు కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధాని చేయడానికి చంద్రబాబు లాంటి వాళ్లు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. వాళ్ల ఆటలు సాగకూడదంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. రేవంత్‌రెడ్డిని అడ్డం పెట్టుకుని బాబు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేటలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాధారణంగా చెక్ బౌన్స్ అయితే శిక్ష పడుతుందని.. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయని వ్యాఖ్యానించారు. ఆ పార్టీకి శిక్ష పడాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు గ్యారంటీల అమలుకు దేవుడిపై ఒట్టు పెట్టి మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చాక నిత్యావసర సరకుల ధరల కొండెక్కాయి. పింఛన్లు రావడం లేదు. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ పోయాయి. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. మీరు వినోద్‌ను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేస్తాం. ఎంపీ బండి సంజయ్ ఐదేళ్లలో కరీంనగర్‌కు ఏం చేశారు? భాజపా పదేళ్ల పాలనలో పప్పు, ఉప్పు ధరలు పెరిగాయి. కేసీఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష. ఆయన పాలనలో మెడికల్ కాలేజీలు, నిరంతర కరెంటు, కేసీఆర్ కిట్టు.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయి. ప్రాజెక్టులు కట్టింది.. పనులు చేసింది మేమే. ప్రత్యేక ప్యాకేజ్ ఇచ్చి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే కరెంటు మోటార్లు కాలుతున్నాయి. తండాలను పంచాయతీలు చేసింది.. లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చింది మేమే. గిరిజనులకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చారు.. రేవంత్ చేసిందేమీ లేదు. అబద్దాలు చెప్పి మోసం చేసిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఇవి తెలంగాణ భవిష్యత్, తలరాతను మార్చే ఎన్నికలని హరీశ్ రావు అన్నారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కటే అమలుచేసి ఐదు అమలు చేశామని అబద్ధం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సిద్దిపేట జిల్లా అక్కంపేటలో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్నవస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయినట్లు అయిందన్నారు. చెక్‌బౌన్స్ అయితే శిక్ష పడుతుంది.. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయి. అందుకు కాంగ్రెస్‌కు శిక్ష పడాలని చెప్పారు. సీఎం రేవంత్ ఇప్పుడు సిగ్గులేకుండా దేవుడిపై ఒట్టు పెట్టి మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ గోవిందా గోవిందా పాటలా మారాయి. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ గోవిందా. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. ఈ ఎన్నికల్లో వినోదన్నను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేస్తాం. ఆయన



అభివృద్ధి సాధకుడు. గత ఐదేండ్లలో కరీంనగర్‌కు బండి సంజయ్ ఏం చేశాడు?, బీజేపీ పదేండ్ల పాలనలో ఉప్పు, పప్పు ధరలు పెరిగాయి.తెలంగాణకు కేసీఆర్ శ్రీరామ రక్ష. సాగునీళ్లు, మెడికల్ కాలేజీలు, నిరంతర కరెంటు, కేసీఆర్ కిట్టు.. ఎన్నో సంక్షేమ పథకాలు కేసీఆర్ పాలనలో అమలయ్యాయి. కాంగ్రెస్ అడ్డుకున్నా పట్టుబట్టి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేశాం. హస్తం పార్టీ వచ్చాక అంతా రివర్స్ అయింది. కరెంటు మోటర్లు కాలిపోతున్నయ్, రిపేరుకు రూ.10 వేలు ఖర్చవుతోంది. గిరిజనులకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చిండు. రేవంత్ చేసిందేమీ లేదు. గుంపు మేస్త్రీకి మాటలెక్కువ.. చేతలు తక్కువ. గుంపు మేస్త్రీ గూబ పలగాలంటే కారు గుర్తుకు నొక్కాలి. ఎవరు మనకు మేలు చేశారో వాళ్లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ముసలోళ్లు కేసీఆర్ ఇచ్చిన కంటివెలుగు కళ్లద్దాలు పెట్టుకుని మూడో నంబరు బటన్ నొక్కాలి.' అని హరీశ్ రావు అన్నారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కూడా పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామనడం ఎన్నికల స్టంటే.. ఎంపీ ధర్మపురి అరవింద్

**నిజామాబాద్ ప్రతినిధి, అక్షిత ప్రతినిధి :**

షుగర్ ఫ్యాక్టరీలు కాంగ్రెస్ తెరిపి స్తామనడం కేవలం ఎన్నికల స్టంటే ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకే, రైతులను మభ్య పెట్టడానికే చక్కెర ఫ్యాక్టరీలు తెరిపిస్తామని కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మండి పడ్డారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోడీ 66 ఫ్యాక్టరీలను తెరిపించిన ఘనత బీజేపీదేనని అన్నారు. శుక్రవారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ చెరకు ఫ్యాక్టరీల కోసం కాంగ్రెస్ పార్టీ యూనియన్ బ్యాంక్ కు సుమారు రూ.40 కోట్ల రూపాయలు చెల్లించి ఫ్యాక్టరీలను నడిపిస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. షుగర్ ఫ్యాక్టరీల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాడు.. ఆ కమిటీ ఫ్యాక్టరీని డిసెంబర్ 2025 నాటికి పున ప్రారంభిస్తామని గతంలో చెప్పడం జరిగిందన్నా రు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రక్రియ మొదలు కాగానే నిజామాబాద్ లో నిర్వహించిన బహిరంగ సభలో బాసర అమ్మవారి మీద ప్రమాణం చేసి సెప్టెంబర్ 15న షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని చెప్పడాన్ని గుర్తు చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ గెలుపుకై నేతల ప్రచారం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూశుక్రవారం 17వ వార్డులో వార్డు కౌన్సిలర్ లావూరు రవినాయక్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి కొర్ర నాగునాయక్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ని ఏ విధంగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామో అదేవిధంగా రఘువీర్ రెడ్డిని కూడా మిర్యాలగూడ నియోజకవర్గం నందు లక్ష మెజార్టీ తీసుకురావాలని నాయకులు ప్రచారం నిర్వహించారు. స్థానికంగా ఎమ్మెల్యే, ఎంపీ ఇద్దరు కాంగ్రెస్ పార్టీ వారు అయితే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేపట్టవచ్చని, ప్రతి ఒక్కరూ సహకరించి రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు, గడగోజు అశోక్ బీసీ సంఘం టౌన్ యూత్ ప్రెసిడెంట్, కేతావత్ జవహర్ నాయక్, గుడిపాటి కృష్ణ, దేవులపల్లి వంశీచారి, లచ్చి రెడ్డి, భీమేష్, నరేందర్ కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ అభిమానులు పాల్గొన్నారు.



# భయపడకు.. పారిపోకు.. రాహుల్‌కు మోదీ కౌంటర్

**న్యూఢిల్లీ: అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే అమేథీ స్థానాన్ని వీడి ఆయన.. రాయ్‌బరేలీ నుంచి పోటీకి సిద్ధం అయ్యారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఇవాళ జరిగిన ఓ సభలో మాట్లాడుతూ రాహుల్ గాంధీకి కౌంటర్ ఇచ్చారు. బెంగాల్‌లో జరిగిన సభలో మోదీ మాట్లాడుతూ.. ఓడిపోతానన్న భయంతోనే రాహుల్ గాంధీ అమేథీ స్థానాన్ని విడిచి వెళ్లినట్లు ప్రధాని ఆరోపించారు. ఇవాళ రాహుల్‌కు ఒక విషయం చెప్పాలనుకుంటున్నానని, డరో మత్.. భాగో మత్ అని ప్రధాని అన్నారు. భయపడవద్దు.. పారిపోవద్దు అని మోదీ పేర్కొన్నారు. ఇటీవల బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారును రాహుల్ పదేపదే విమర్శించారు. ఈడీ, సీబీఐ లాంటి సంస్థలతో దాడు చేస్తున్నట్లు ఆయన ఆరోపిస్తూ.. ఎవరూ భయపడవద్దు అంటూ పేర్కొన్నారు. అయితే రాహుల్ చేసిన ఆ వ్యాఖ్యలను ఇప్పుడు ఆయనకే ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ విమర్శలు చేశారు. సోనియా గాంధీని కూడా ఆయన వదల్లేదు. తల్లీకొడుకులు ఇద్దరూ తమ స్థానాన్ని వదలివేసి పారిపోయినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆ పార్టీకి చెందిన పెద్ద నేత కూడా పోటీ చేయదని చెప్పానని, ఆమె భయంతో పారిపోయారని, రాజస్థాన్‌కు వెళ్లి రాజ్యసభ నుంచి పోటీ చేశారని మోదీ అన్నారు. వయనాడ్‌లో కూడా రాహుల్ ఓటమి ఖరారు అవుతుందని, ఓటింగ్ ముగిసిన తర్వాత రాహుల్ మూడవ సీటు గురించి ప్రయత్నం మొదలుపెడుతారని, అమేథీలో ఓటమి భయం వల్ల.. రాయ్‌బరేలీకి వెళ్లారని, భయపడవద్దు అంటూ దేశం అంతా తిరుగుతూ చెబుతున్న ఆ నేతలకు తానో విషయాన్ని చెప్పాలని భావిస్తున్నానని, మీరెవరూ భయపడవద్దు అని, ఎవరూ పారిపోవద్దు అని కాంగ్రెస్ నేతకు మోదీ కౌంటర్ ఇచ్చారు.

# దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయం.. మండిపడ్డ మంత్రి సీతక్క

**నిర్మల్ ప్రతినిధి, అక్షిత ప్రతినిధి :**

దేవుళ్ల పేరుతో రాజకీయం చేస్తూ.. దేవుళ్లకే శఠగోపం పెట్టిన బీజేపీ అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మం త్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని నిర్మల్ జిల్లాలో లోక్‌సభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సీతక్క మాట్లాడు తూ.. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, కూలీల తో సమావేశమయ్యారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. దేశంలో రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగినా కాంగ్రెస్ ప్రభు త్వ హయాంలో ప్రవేశపెట్టిన వంద రోజులు పనికి గత పది ఏళ్ల నుంచి బీ జేపీ ప్రభుత్వ కూలీ పెంచలేదన్నారు. అంతేకాకుండా పేదలు ఉపయోగించే వస్తువులపైన పన్నులు వేసి పీడిస్తున్నారన్నారు.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే తప్ప గత పది సంవత్సరాల నుంచి బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి పనులు ఎక్కడా చేయలేదన్నారు. అయోధ్య రాముడు పేరుతో దేశంలో అన్ని కుటుంబాల నుంచి లక్షల కోట్లు చందాలు వసూలు చేసి, ఖర్చు పెడుతున్నారే గాని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న భద్రా చలం రాముడికి మొండి చేయి చూపిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెం చి, ఆర్టీసీ చార్జీలు పెంచారు. పేదలు ఉపయోగించే ప్రయాణ వాహనాలకు భారంగా మార్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని మంత్రి పేర్కొన్నారు.

## బోనులో చిక్కిన శంషాబాద్ చిరుత

**హైదరాబాద్,**

ఎట్టకేలకు శంషాబాద్ విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కింది. ఐదు రోజులుగా చిరుత కోసం అటవీ శాఖ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. దీన్ని పట్టుకోవడానికి ఐదు బోన్లు, 20 కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ చిరుతను నెహ్రూ జూ పార్కుకు తరలించనున్నారు. జూలో దీని ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌కు తరలించనున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. చిరుతపులి చిక్కడంతో పరిసర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఐదు రోజులుగా వీరంతా ప్రాణ భయంతో గడిపారు. చిరుత పూర్తి ఆరోగ్యంగా ఉందని ఎఫ్‌డీవో విజయానందరావు తెలిపారు. గురువారం రాత్రి సుమారు 8 గంటలకు బోనులో చిక్కిందని చెప్పారు.వివరించారు.

# వేసవి హాకీ శిక్షణ శిబిరం ప్రారంభం





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం లో ఉరుమడ్ల గ్రామం తెలంగాణ క్రీడా ప్రాంగణంలో నల్గొండ జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో మన దేశ జాతీయ క్రీడ అయిన హాకీ క్రీడ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని సీనియర్ హాకీ క్రీడాకారుడు వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ పరమేష్ మరియు సీనియర్ హాకీ క్రీడాకారుడు గంగా పురం రాము శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల వల్ల శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని , ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, భవిష్యత్తులో క్రీడాల వల్ల ప్రత్యేక అవకాశాలు ఉంటాయని, ఈ శిక్షణ శిబిరం మే 1 వ తేదీ నుండి మే 31 వరకు ఉదయం మరియు సాయంత్రం శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు . ఈ శిక్షణ శిబిరంలో హాకీ క్రీడకు సంబంధించి విద్యార్థులకు ప్రత్యేక మెలకువలు నేర్పిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఎలుగు చంద్ర శేఖర్ , సీనియర్ క్రీడాకారుడు ఉయ్యాల లింగస్వామి నవీన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళ కుటుంబానికి అండగా జాంబవ మహాసేన



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో గతవారం అనారోగ్యతో బాధపడుతు మృతి చెందిన నోముల వెంకటమ్మ (70) కుటుంబానికి జాంబవ మహాసేన కమిటీ సభ్యులు అండగ నిలబడి ఈరోజు వారి కుటుంబ సభ్యులైన కుమార్తలకు 12400/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు జాంబవ మహాసేన ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, చిప్పలపల్లి రవి, నోముల సుదర్శన్, నోముల మల్లేష్, నోముల పర్వతాలు, నోముల ప్రవీణ్ కుమార్, నోముల శ్రీరాములు, ముత్యాల శివ, నోముల విష్ణు, నోముల వంశీ, చిప్పలపల్లి సత్తయ్య, నోముల లక్ష్మణ్, నోముల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇతరుల పార్టీ నుండి పలువురు యువకులు బారాస లో చేరిక



**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

సీనియర్ భా ర స పార్టీ ఉద్యమకారులు దూసరి మధుగౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ కు చెందిన ఇతర పార్టీల యువకులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం భారస పార్టీలో చేరిక కావడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత భారస పార్టీ వైపు చూస్తోంది అని తెలిపారు. అభివృద్ధి భారసతోనే సాధ్యమని వారు ఇట్టి పార్టీలో చేరిక కావడం జరుగుతుంది అని తెలిపారు .వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భారస పార్టీ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుంది అని తెలిపారు .ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేగొని విఠల్ గౌడ్, రామకృష్ణ, యువత నిఖిల్,రోహిత్, సంపత్, పవన్, హరీష్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# అహర్నిశలు ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం ఈటెల రాజేందర్ కు ఓటు వేసి గెలిపించండి..జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి





**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని. జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కరపత్రాలను పంచుతూ మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ కు మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని కాలనీ వాసులను కోరారు. స్వచ్ఛందంగా కాలనీ సంక్షేమ సంఘాలు ఈటెల రాజేందర్ కు మద్దతుగా ఓట్లు వేస్తామని తీర్మానం చేస్తున్నారని పేర్కొన్నారుఎన్నికల ప్రచారం నిర్వహించిన కాలనీలు ప్రశాంత్ నగర్.సెంట్రల్ బ్యాంక్ కాలనీ. సూర్యోదయ కాలనీ.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన వ్యక్తి, విలువలతో కూడిన రాజకీయ ప్రస్థానం, పలుసార్లు మంత్రిగా, పాలనలో అనుభవం, మల్కాజిగిరి అభివృద్ధి కోసమైన, సమస్యల పరిష్కారానికైన నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడగలిగే నాయకుడు బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ అని ఆయనను తప్పకుండా గెలిపించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రామ్మోహన్ పరమేష్, యుగంధర్, మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, నరసింహారావు, రఘు యాదవ్ మోహన్ రెడ్డి, నవీన్, స్వప్న మరియు బిజెపి నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, పాతూరి శ్రీధర్ గౌడ్, మునగాల హరీష్ రెడ్డి, కడారి యాదగిరి, రాము, గోపి, విద్యాసాగర్, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన త్రివేణి విద్యార్థులకు అభినందనలు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మాదీనా గూడ త్రివేణి విద్యాసంస్థలోని 11 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 10/10 మార్కులతో విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ మరియు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్.పూజిత జగదీశ్వర్ గౌడ్ లు శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. త్రివేణి స్కూల్ యాజమాన్యం విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చి దిద్దుతారని, వారి కమిట్ మెంట్ కు నిదర్శనమే ఈ ఫలితాలని కితాబిచ్చాడు. ఈ కార్యక్రమం లో సి ఆర్ ఓ సాయి నర్సింహా రావు, ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న, హాస్టల్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ బి నగర నియోజకవర్గం, చంపాపేట్ డివిజన్, బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరికలు



**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి( చెంపాపేట డివిజన్ న్యూస్)**

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,ఎల్ బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గౌరవ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ రఘుమా రెడ్డి సమక్షంలో మాజీ బి.ఆర్.ఎస్ నాయకులు రజినీ రెడ్డి ,లక్ష్మి ,నాగమణి ,స్రవంతి విమల తో పాటు తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.వారితో పాటు హనుమాన్ దేవాలయందర్శకుడు తదితరులు వున్నారు.

# యువత జాతీయ సమగ్రత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలి .



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్: శివనగర్ సిపిఐ కార్యాలయం లో ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ జండా ఎగురవేసి మాట్లాడుతూ.. నేటి యువత జాతీయ సమగ్రత కోసం పాటుపడాలని, మతతత్వ విద్వేషాలు రూపుమాపాలని, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం పోరాడాలని, ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటాల్లో అగ్రభాగాన నిలుస్తుందన్నారు. నేటి పాలకులు స్వార్థ రాజకీయాల కోసం యువతను చెడు మార్గంలో పయనించేలా చేస్తున్నారని, సమాజ బాధ్యతను నేర్పకుండా సమాజ అభివృద్ధి సాధించలేమన్నారు. ఈ తరుణంలోనే ఏఐవైఎఫ్ దేశ వ్యాప్తంగా పౌరులందరికి సమాన విద్య, వైద్యం అందించాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే నినాదంతో ఉద్యమిస్తున్నామని తెలిపారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో మతోన్మాదం హెచ్చుమీరిందని, ఈ విధానాలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని, బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కాషాయ భావజాల విధానాలను పోకడలను ప్రజలపై రుద్దడానికి తీవ్ర దుష్ట ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ చర్యలు శాస్త్రీయ దృక్పథం కలిగిన భారత పౌరులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో, మండలాల్లో, జిల్లా కేంద్రాల్లో ఘనంగా జెండా ఆవిష్కరణలు చేసి సదస్సులు నిర్వహించనున్నామని స్పష్టంచేశారు.

# హస్తం గుర్తుకే ఓటేద్దాం.. చేవెళ్ళ పార్లమెంట్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి నే గెలిపిద్దాం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**



చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ చౌరస్తా వద్ద దర్గా, ఎన్టీఆర్ నగర్ మరియు పీజేఆర్ నగర్ మసీదులలో శుక్రవారం సందర్భంగా ప్రార్థనలు ముగించుకుని బయటకు వస్తున్న ముస్లిం సోదరులకు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి,అనిల్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా, ఖాజా, పోశెట్టిగౌడ్, ఫారూఖ్, ఖలీమ్, .మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# కేయూ పరిధిలోని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి.. ఏ ఐ ఎస్ ఎఫ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కేయూ పరిధిలోని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదెల్ల శరత్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఆ సంఘం సీకేఎం కాలేజ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదాల్ల శరత్ హాజరై మాట్లాడుతూకాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ 2,4,6 సెమిస్టర్ పరీక్షలు ఈనెల 06 నుంచి 16.6.2024 వరకు నిర్వహించడానికి అధికారులు షెడ్యూల్ విడుదల చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నందున విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఉష్ణోగ్రతలు 40డిగ్రీలకుకు పైగా నమోదవుతున్నందువల్ల ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని సెమిస్టర్ పరీక్షలు జూన్ రెండో వారానికి వాయిదా వేయడం జరిగిందన్నారు. కావున కేయూ పరిధిలో ఉన్న అన్ని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేసి విద్యార్థులను ఎండ దెబ్బకు గురి కాకుండా ఉండాలని చెప్పారు. కావున పరీక్షలను వాయిదా వేయాలని కాకతీయ యూనివర్సిటీ వీసీ ని కోరారు. కార్యక్రమంలో సాగర్, రమేష్, శివ, కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




# పదోతరగతి పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన త్రివేణి స్కూల్ విద్యార్థులు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

10/10 సాధించిన త్రివేణి స్కూల్ విద్యార్థులనువి.జగదీశ్వర్ గౌడ్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, శేర్లింగంపల్లి, మరియు హాఫీజ్పేట్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ లు ఘనంగా సత్కరించారు ఉన్నత శ్రేణి విద్యా ప్రమాణాలతో, క్రమశిక్షణ కలిగిన విద్యాభోదనతో త్రివేణి ట్యాలెంట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దుతున్నారు. మియాపూర్ మైత్రినగర్ లో గల త్రివేణి స్కూల్ బ్రాంచ్ లో ఈ సంవత్సర%శీ% జరిగిన పదో తరగతి పరీక్షలో 11 మంది విద్యార్థులు కే. లీలా సాయి చరణ్, కే. ప్రణవి, గల్ల పూజ్య, బసవరాజు శ్రీహిత, కదలి అర్జున దేవి, రూపాని దీక్షిత, కృతిక శ్రీ మహా, కే. హిమేంద్ర సాయి, కే. శ్రీ హర్షిత, ఎస్. వెంకట సాయి తన్మయి, కౌండిన్య, టి.కీర్తి సాయి తేజస్వి లు 10/10 జిపిఏ ర్యాంకు సాధి%శీ%చి సత్తా చాటారు. వందశాతం 10/10 ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సెంటర్ హెడ్ సాయి నర్సింహా రావు, ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న, హాస్టల్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రావు, లింగంపల్లి బ్రాంచ్ ప్రిన్సిపల్ అనితారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బహుజన బిడ్డ నర్సయ్య గౌడ్ ను గెలిపించండి

**– బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలో బూత్ అధ్యక్షులు కనకటి శేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో గత పది సంవత్సర కాలంలో భారతదేశం అభివృద్ధి చెందిందని యావత్ ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని ఆయా దేశాల అధ్యక్షులు నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకుంటున్నారని తెలిపారు. భారతదేశాన్ని విశ్వ గురువు స్థానంలో చూడాలంటే మరొక్కసారి ప్రధాన నరేంద్ర మోడీని ఓటు వేసి పెద్దపీట వేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంటరీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ సౌమ్యుడు అందరికి సూపరిచితుడని నిరంతరం ప్రజల మధ్య వుండే వ్యక్తి అని కొనియాడారు. ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి అని అన్నారు.వైద్య వృత్తిని వదులుకొని ప్రజా సేవలో ముందున్నారని అన్నారు.అలాంటి వ్యక్తికి మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి మంటిపల్లి శ్రీశైలం, బూత్ అధ్యక్షులు సైదులు, పంగ లింగస్వామి,బోల్గం శ్రీకాంత్,బొంత శ్రీశైలం,గుండమళ్ళ మహేష్, యాదయ్య, నర్సింహా,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అరుణ్ జన్మదిన వేడుకలు

**కొడంగల్,అక్షిత ప్రతిని :**

కొడంగల్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బాకారం అరుణ్ జన్మదిన వేడుకలు దుద్యాల మండలం కేంద్రంలో ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మడిగే శ్రీనివాస్, కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వజిత్, మేకల రాజేష్, నర్సింలు గౌడ్, మైనార్టీ నాయకులు జావిద్, బొమ్మరేస్పేట్ మండల యాదవ సంఘం నాయకులు జగన్, జన్మదిన వేడుకలు పాల్గొనడం జరిగింది.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

**సంపాదకీయం...**

# గళమెత్తిన విద్యార్థిలోకం




యుద్ధోన్మాదంతో పాలస్తీనా ప్రజలను బలిగొంటున్న ఇజ్రాయిల్ పాలకుల అమానుషత్వాన్ని, నిరంకుశత్వాన్ని నిరసిస్తూ, అమెరికా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థిలోకం పెద్దపెట్టున గళం వినిపిస్తోంది. తక్షణమే ఈ దారుణ మారణ హోమానికి స్వస్తి పలకాలని డిమాండు చేస్తోంది. కళ్లెదుటే జరుగుతున్న ఘోరకలిని అడ్డుకోకుండా, ఆ అకృత్యాన్ని అడ్డదారుల్లో ఎగదోస్తున్న అమెరికా పాలకులకు ఈ పరిణామం మింగుడుపడటం లేదు. నిరసన గళాలను ఎలాగైనా అదిమేయాలని దుందుడుకు చర్యలకు దిగుతోంది. ఒకపక్క భావ ప్రకటనాస్వేచ్ఛకు భంగం కలిగించబోమని చెబుతూనే, యూనివర్సిటీల్లో అడుగడుగునా పోలీసు బలగాలను మోహరించింది. గొంతెత్తిన విద్యార్థులను అప్రజాస్వామికంగా అరెస్టు చేయించింది. క్రమశిక్షణ చర్యల పేరిట వేధింపుల పర్వానికి తెర తీసింది. భయపెట్టాలనుకోవటం ద్వారా కాదుబీ భరోసా ఇవ్వటం ద్వారా మాత్రమే ఆగ్రహావేశాలు చల్లారతాయన్న ప్రజాస్వామిక సూత్రాన్ని విస్మరించింది. విశ్వ విద్యాలయాలంటే వేయి ఆలోచనలు సంఘర్షించి, నూరు భావాలు వికసించే విజ్ఞాన ప్రాకారాలు. సర్వ మానవాళి సుఖసంతోషాలతో వర్ధిల్లటానికి కొత్త ఆలోచనలూ, ఆచరణలూ మోసులెత్తాల్సిన అక్షర క్షేత్రాలు. అలాంటి చోట, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు తమదే గొప్ప దేశమని బాజాలు భజాయించే చోట నిరసన గళాలపై అమెరికా అధికార గణం విరుచుకుపడుతున్న తీరు దాని ద్వంద్వ ప్రమాణాలకు, దౌర్జన్య కాండకూ అద్దం పడుతోంది.

అసలు అమెరికా అన్ని యూనివర్సిటీల్లో విద్యార్థులు ఇంతగా హోరెత్తటానికి కారణం ఏమిటి? దాదాపు ఏడు నెలల నుంచి ఇజ్రాయిల్ బలగాలు విచక్షణారహితంగా పాలస్తీనా ప్రజల మీద పాశవికంగా యుద్ధకాండ సాగిస్తున్నా %-% అమెరికా అడ్డుకునే ప్రయత్నం చేయటం లేదు. నెతన్యాహు రక్తదాహానికి ఇప్పటికే 35 వేల మంది బలయ్యారు. అందులో 14 వేల మంది పిల్లలే! హాస్పటళ్ల మీద, శరణార్థి శిబిరాలపైనా, ఆకలితో నకనకలాడుతున్న నిరాశ్రయుల పైనా, పాఠశాలల పైనా బాంబులతో, కాల్పులతో ఇజ్రాయిల్ మూకలు విరుచుకుపడుతున్నా అమెరికా 'అయ్యో .. పాపం!' అనటం లేదు. అంతర్జాతీయ సమాజం తీవ్రంగా విమర్శిస్తున్నా, ఈ పైశాచికాన్ని ఆపాలని సూచిస్తున్నా ఇజ్రాయిల్ లెక్క పెట్టటం లేదు. పాలస్తీనా భూభాగాన్ని దౌర్జన్యపూరితంగా ఆక్రమించటమే కాక, ఓ పక్కకు జరిగిపోయి తల దాచుకుంటున్న ఆ దేశ ప్రజలపై నిరంతరం దాడులు చేస్తూనే ఉంది. ఈ దురాక్రమణదారుకు అమెరికా అన్ని వేళలా ఆయుధ, ఆర్థిక, దౌత్యపరమైన సహాయ సహకారాలు అందిస్తూనే ఉంది. ఈ ధూర్త ధోరణిపై ఐక్యరాజ్య సమితితో సహా ప్రపంచ దేశాలు అభ్యంతరం చెబుతున్నా దాని వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు. అమెరికా దన్ను చూసుకొని, ఇజ్రాయిల్ యుద్ధాన్ని అంతకంతకూ విస్తరిస్తోంది. వర్తమాన కాలంలో ఈ భూగోళం మీద ఇంతటి యుద్ధోన్మాదం చెలరేగుతున్నప్పుడు విశ్వవిద్యాలయాలు, విద్యార్థులూ స్పందించటం సహజ పరిణామం. దానిని కూడా బైడన్ %-% నెతన్యాహు జోడీ వక్రరీతిన వ్యాఖ్యానించే దుస్సాహసం చేసింది. విద్యార్థుల యుద్ధ వ్యతిరేక గళాన్ని యూదు వ్యతిరేక చర్యగా అభివర్ణించింది. నిరసనల ఉద్దేశాన్ని పాఠంగా తీసుకొని, యుద్ధకావరాన్ని వదులుకోవాల్సింది పోయి, విద్యార్థులను మరింత రెచ్చగొట్టే ఉన్మాద ప్రేలాపనలకు బరి తెగించింది. అరెస్టులు, కేసులు, బహిష్కరణలు, పోలీసు మోహరింపులు, అశ్విక దళాల ఉసిగొలుపు చర్యలతో యూనివర్సిటీల్లో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించింది. జరుగుతున్న పరిణామాలన్నిటినీ ప్రపంచం కళ్లారా చూస్తోంది. అమెరికా ఇకనైనా కళ్లు తెరచి, యుద్ధోన్మాద నెతన్యాహుకి కళ్లెం వేయాలి. నిరంకుశ, నిరంతర మారణహోమానికి స్వస్తి చెప్పించాలి. ఆక్రమిత పాలస్తీనా భూభాగాల నుంచి తక్షణమే వైదొలగి, అక్కడి ప్రజలకు కలిగించిన నష్టానికి పరిహారం చెల్లించాలి. ఇజ్రాయిల్ బేషరతుగా అలా వ్యవహరించేలా దానికి దాపుగా నిలిచిన అమెరికాయే అన్ని చర్యలూ చేపట్టాలి. అలాకాక విద్యార్థుల నిరసనలపై అణచివేత చర్యలను కొనసాగిస్తే- అది దాని పక్షపాతాన్ని, ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణినీ ప్రదర్శించడమే అవుతుంది. బంతిని బలంగా నేలకేసి కొడితే, అది అంతే బలంగా పైకి లేస్తుంది. ఇది మరవకూడని ప్రకృతి సూత్రం!

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

**బిజినెస్..**

# అదానీ ఎంటర్‌ప్రైజెస్ లాభాల్లో 37% పతనం

**న్యూఢిల్లీ :**

గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ నికర లాభాలు 37.63 శాతం పతనమై రూ.450.58 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.722.48 కోట్ల లాభాలు సాధించింది. కాగా డిసెంబర్ త్రైమాసికంలోని రూ.1,888.45 కోట్ల లాభాలతో పోల్చితే గడిచిన క్యూ4లో ఏకంగా 78.14 శాతం క్షీణత చోటు చేసుకుంది. కాగా.. కంపెనీ మొత్తం ఆదాయం 1.08 శాతం పెరిగి రూ.29,630 కోట్లకు చేరింది. 2022-23 మార్చి త్రైమాసికంలో రూ.29,311 కోట్ల ఆదాయం నమోదు చేసింది. "అదానీ ఎంటర్‌ప్రైజెస్ భారత్‌లో ప్రధాన వ్యాపార సంస్థగానే కాకుండా, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ప్రపంచ అగ్రగామిగా కూడా తన స్థానాన్ని మరోసారి ధ్రువీకరించింది. పనితీరు, సమర్థవంతమైన మూలధన ప్రవాహ నిర్వహణ కలిగి ఉంది." అని అదానీ గ్రూపు ఛైర్మన్ గౌతమ్ అదానీ పేర్కొన్నారు. 2023-24లో మొత్తంగా 31.04 శాతం పెరుగుదలతో రూ.3,240.78 కోట్ల నికర లాభాలు సాధించింది. 2022-23లో రూ.2,472.94 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.1,28,734 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన 2023-24లో 23.65 శాతం క్షీణించి రూ.98,281.51 కోట్లకు పరిమితమయ్యింది. ప్రతీ రూ.1 ముఖ విలువ కలిగిన ఈక్విటీ



షేర్‌పై రూ.1.3 మధ్యంతర డివిడెండ్‌ను ఆ కంపెనీ బోర్డు ప్రతిపాదించింది. 2024 జూన్ 30న కంపెనీ వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం) నిర్వహించనున్నట్లు తెలిపింది. గురువారం బిఎస్ఇలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ 0.56 శాతం తగ్గి రూ.3,037.15 వద్ద ముగిసింది.

# పేజాప్‌కు సెలెంట్ మోడల్ బ్యాంక్ అవార్డు

PAY ZAPP

**ముంబయి :**

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తన మొబైల్ యాప్ పేజాప్ సెలెంట్ మోడల్ బ్యాంక్ అవార్డును అందుకున్నట్లు తెలిపింది. పేమెంట్ ఇన్నోవేషన్ కేటగిరీలలో ఈ గుర్తింపును దక్కించుకున్నట్లు పేర్కొంది. బ్యాంకింగ్‌లో సాంకేతికత వినియోగంలో అత్యుత్తమ అభ్యాసాలను గుర్తించి, ప్రోత్సహించేందుకు సెలెంట్ వార్షిక మోడల్ బ్యాంక్ అవార్డులను అందిస్తుంది. ప్రపంచంలోని 36 దేశాల నుంచి 140 పైగా నామినేషన్ల రాగా, 19 విజేతలలో పేజాప్ ఒకటిగా నిలిచిందని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రవి సంతానం తెలిపారు.

# 8 నుంచి ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ

**న్యూఢిల్లీ :**

ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) మే 8 నుంచి ప్రారంభం కానుందని ఆ సంస్థ తెలిపింది. 10న ముగియనున్న ఈ ఇష్యూలో రూ.3,000 కోట్లు సమీకరించాలని కంపెనీ నిర్దేశించుకుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 7న ఇష్యూ ప్రారంభం కానుంది. ఈ ఇష్యూ వివరాలను గురువారం బ్లాక్‌స్టోన్ సీనియర్ అధికారులు అమిత్ దీక్షిత్, ముకేష్ మెహతా, ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ ఎండి రిషి ఆనంద్ మీడియాకు వెల్లడించారు. ఈ ఇష్యూలో భాగంగా రూ.1,000 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేయడంతో పాటు ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో ప్రమోటరు బిసిపి టోప్కో 7 పిటిఇ లిమిటెడ్ రూ.2,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించనుంది. ప్రస్తుతం ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్‌లో బ్లాక్‌స్టోన్ గ్రూపునకు చెందిన బిసిపి టోప్కోకు 98.72 శాతం, ఐసిఐసిఐ బ్యాంక్‌కు 1.18 శాతం చొప్పున వాటాలున్నాయి.





# అదరగొట్టిన కోల్ ఇండియా

## క్యూ4 లాభాల్లో 26% వృద్ధి

**కోల్‌కత్తా :**

ప్రభుత్వ రంగంలోని కోల్ ఇండియా ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించింది. వివిధ ఏజెన్సీల అంచనాలకు మించి నికర లాభాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) జనవరి నుంచి మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 26 శాతం వృద్ధితో రూ.8,682 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.6,869.5 కోట్ల లాభాలు ప్రకటించింది. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పెంచుకోవడంతో పాటు వ్యయాలను తగ్గించడంతో గడిచిన త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను సాధించింది. దేశంలోని మొత్తం బొగ్గు ఉత్పత్తిలో ఈ పిఎస్‌యు 80 శాతం వాటాను కలిగి ఉంది. కాగా.. గడిచిన క్యూ4 కంపెనీ రెవెన్యూ 2 శాతం పెరిగి రూ.37,410 కోట్లకు చేరింది. ఏడాదిక్రితం ఇదే సమయంలో రూ.38.152 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. 2023-24కు గాను తుది డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.5 డివిడెండ్‌ను అందించడానికి ఆ కంపెనీ బోర్డు ప్రతిపాదించింది. క్రితం ఆర్థిక సంవత్సరంలో కోల్ ఇండియా మొత్తం లాభాలు 18 శాతం పెరిగి రూ.37,402 కోట్లకు చేరాయి. 2022-23లో రూ.31,763 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో కంపెనీ రెవెన్యూ రూ.1.38 లక్షల కోట్లుగా ఉండగా.. గడిచిన 2023-24లో 3 శాతం పెరిగి రూ.1.42 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది.




# ఇసుజు నుంచి 'లైఫ్‌స్టైల్ పికప్' మోడల్స్



**చెన్నయ్ :**

ఇసుజు మోటార్స్ ఇండియా కొత్తగా మార్కెట్లోకి లైఫ్‌స్టైల్ పికప్ మోడల్స్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. ఇందులో మరింత ఆకర్షణీయమైన పిక్ అప్ కల్ట్ అవతార్‌లో వి క్రాస్ జెడ్ ప్రెస్టీజ్‌ను పరిచయం చేసినట్లు పేర్కొంది. చెన్నయ్ ఎక్స్‌షోరూం వద్ద విక్రాస్ జడ్ ప్రారంభ ధరను రూ.25,51,700గా, విక్రాస్ ప్రెస్టిజ్ దరను రూ.26,91,700గా ప్రకటించింది. ఇవి కొండ ప్రాంతాల్లోనూ గంటకు 4-30 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలవని తెలిపింది.

# గూగుల్‌లో పైథాన్ టీమ్‌కు ఎసరు

## 200 మందిపై వేటు

**న్యూయార్క్ :**

టెక్ దిగ్గజం గూగుల్‌లో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. వ్యయ నియంత్రణలో భాగంగా పైథాన్ టీమ్ మొత్తాన్ని ఎత్తేసింది. దీంతో 200 మంది ఉద్యోగులను ఇంటికి పంపించిందని సమాచారం. వీరిలో కాలిఫోర్నియా, సన్నీవేల్‌లోని ఆఫీసుల్లోని ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఉద్యోగులు కూడా ఉన్నారు. అమెరికా వెలుపల చౌకగా ఉద్యోగులు లభిస్తుండటంతో ఈ పోజిషన్లను భారత్, మెక్సికోకు బదిలీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పైథాన్, ఫ్లట్టర్, డార్ట్‌లపై పనిచేసే బృందాల్లోని చాలా మందిపై వేటు వేసింది. వారికి కంపెనీలోనే ఇతర ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించామని గూగుల్ అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు టెక్ రంగంలోని పలు కంపెనీల్లో 70వేల పైగా ఉద్యోగాల ఊడాయి.

# 'మీట్-ది-ప్రెస్' మధు యాష్కి






**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





పార్లమెంటు ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకొని, ఇవ్వాళ బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) నిర్వహించిన 'మీట్-ది-ప్రెస్' కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టిపిసిసి) ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కిగౌడ్. కార్యక్రమ నిర్వాహకులు కే.విరాహత్ అలీ స్వాగతం పలకగా, సీనియర్ జర్నలిస్ట్ ఈశ్వర్ రెడ్డి మోడరేటర్ గా వ్యవహరించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెందిన సుమారు 90మంది పాత్రికేయులు హాజరయ్యారు.

# బాధిత జర్నలిస్టుకు టీయుడబ్ల్యూజే ఆర్థిక చేయూత

## -మానవత్వాన్ని చాటుకున్న నిజామాబాద్ జిల్లా శాఖ
## విరాహత్ అలీ చేతుల మీదుగా సహాయం

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి :**



దయాబేటిక్ ప్రభావంతో కాలును కోల్పోయిన ఓ పేద జర్నలిస్టుకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) నిజామాబాద్ జిల్లా శాఖ అండగా నిలిచి, లక్షా యాభై వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించి, మానవత్వాన్ని చాటుకొని ఆదర్శంగా నిలిచింది. నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి కేంద్రంగా, దాదాపు 30ఏళ్ళ పాటు ఈనాడు, ఆంధ్రజ్యోతి, వార్త దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేసిన రామకోటి వెంకట్, ఆర్థిక పరిస్థితులు బాగులేక బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్ కు వలస వెళ్ళాడు. బోరబండ, గాయత్రీ నగర్ లోని ఓ ఆలయంలో పూజారిగా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూడు నెలల క్రితం హఠాత్తుగా షుగర్ లెవెల్స్ పెరిగిపోయి రెండు కాళ్ళు ఇన్ఫెక్షన్ కు గురయ్యాయి. చికిత్స సాధ్యం కాకపోవడంతో కూడికాలును తొలగించేసారు. ఇంకో కాలుకు కూడా ప్రమాదం పొంచి ఉందని వైద్యులు తేల్చి చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న టీయుడబ్ల్యూజే నిజామాబాద్ జిల్లా శాఖ, తమ శ్రేయోభిలాషుల నుండి లక్షా యాభై వేల రూపాయల విరాళాన్ని సేకరించి, శుక్రవారం నాడు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.విరాహత్ అలీ చేతులమీదుగా బాధితుడు రామకోటి వెంకట్ కు ఆర్థిక సహకారాన్ని అందించింది. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సంజీవ్, అరవింద్ బాలాజీల నేతృత్వంలో జరిగిన ఈ సహాయ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సిరిగాద ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జి. ప్రమోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు



**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి.......**

తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతూనే ఉంది. తాజాగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, సింగిల్ విండో డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై విపక్షాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో ఈ నియోజకవర్గంలో అభివృద్ధి అనేది కుంటుపడిందని తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులను మెరుగుపరుస్తున్నానని అన్నారు. ఇప్పటికే పలు రోడ్లకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించి పురోగతిలో ఉన్నాయని మరికొన్ని పార్లమెంట్ ఎన్నికల అనంతరం ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని అన్నారు. ఏది ఏమైనా ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని, బీఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందని పార్లమెంటు ఎన్నికల అనంతరం ఆ పార్టీ ఈ నియోజకవర్గంలో కనుమరుగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య, రాష్ట్ర నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు ఉత్తమ పంచాయతీ అవార్డు గ్రహీత మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, రేతినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి రేగటి రవి, వెంకటేష్,ఓరుగంటి సత్యనారాయణ, పోలేపాక రామచంద్రు, సుంకరి జనార్ధన్,మద్ది కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న,మండల నాయకులు ,సోమ్లా నాయక్ వెంపటి గ్రామ అధ్యక్షులు సగ్గం నరసయ్య తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి: కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు బండారు స్వాగత్ రణ్వీర్ చంద్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



సమస్యంత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ అన్నారు శుక్రవారం ఏ ఆర్ ఓ/ బల్దియ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల స్థితి గతులతో పాటు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌళిక వసతులను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర పరిశీలకులు సికేఎం కళాశాల ఆల్ నూర్ పాఠశాల చార్బౌలి వాటర్ ట్యాంక్ శంభుని పేట ప్రభుత్వ పాఠశాల శివనగర్ లోని ప్రభుత్వ పాఠశాల కౌటిల్య హై స్కూల్ ఆర్య హై స్కూల్ ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను కలియ తిరిగి పోలింగ్ నిర్వహణకు గల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భం గా 33 పోలింగ్ కేంద్రాలు 12 పోలింగ్ ప్రాంతాలను పరిశీలించారు.ప్రతి పోలింగ్ కేంద్రాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రం గా గుర్తించడానికి గల కారణాలను ఏ సి పి నీఅడిగి తెలుసుకున్నారు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధి లో గల కేసుల వివరాలను తెలియజేశారు.వరంగల్ తహాశీల్దార్ గతం లో నిర్వహించిన పోలింగ్ అంశాలు నమోదైన పోలింగ్ శాతం తదితర వివరాలను తెలియజేయగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలకులు తెలియజేశారు.పోలింగ్ కేంద్రాల్లో పి డబ్ల్యూ డి ఓటర్లకు వృద్దులకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలను తెలియజేస్తూ వేసవి కాలం నేపధ్యం లో త్రాగు నీటి సౌకర్యం తో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో ఏ సి పి నందీరాం నాయక్ తహసిల్దార్లు మహమ్మద్ ఇక్బాల్ నాగేశ్వరరావు నాయబ్ తహసీల్దార్ జలపతి రెడ్డి ఆర్ ఐ కీర్తన్ తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెట్టు పై నుండి పడి వెన్నుపూస విరగదా...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం రోజున భువనగిరి ఎంపీ అభ్యర్థి చామలా కిరణ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పెద్దాపహాడ్ గ్రామానికి చెందిన నామాల రవి తాటిచెట్టు మిది నుండి కింద పడి వెన్నుపూస విరగడం వలన మంచానికి పరిమితమైన నామాల రవి కుటుంబానికి అతని బెడ్డు కోసం 50000/- రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, పెద్దపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు జడల మల్లేశం, గ్రామ సర్పంచ్ గుండ శ్రీధర్ రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ గ్రామ శాఖ అధ్యక్షులు వేణు గార్ల ,చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాటి కుటుంబానికి ఆర్థిక సహాయంతో మనోధైర్యాన్ని కూడా అందిస్తూ ఎల్లప్పుడూ ప్రజలందరికీ ఏ కష్టం వచ్చిన తోడగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు ఉంటారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు పెద్దపాహడ్ గ్రామ గౌడ కులస్తులు నామాల పెద్ద రాములు, నామాల శ్రీనివాస్, నామాల భిక్షపతి, ఇదుల ఉప్పలయ్య, ఇథుల స్వామి, ఇదుల బాపు, నామాల పెద్ద బాబు, నామాల అశోక్, ఇధుల సుధాకర్, నామాల హరి, నామాల రాజు, తదితరులు పాల్గొన్నారు...

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ... ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



శుక్రవారం రోజు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి .. ఆదేశాల మేరకు జనగాం మండలం పెంబర్తి గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి.. గెలుపు కొరకై చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ఇంటింటా తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు... కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు సిద్ధులు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అంబాల సంపత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గొలుసుల దుర్గేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు సంకటి యాదగిరి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆత్మకూరి భానుచందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆత్మకూరి స్వామి, బుర్రి ఎల్లయ్య, ఆత్మకూరి బాల నరసయ్య, దేవర బోయిన వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబాల రఘునాథ్, గణేష్, జనగాం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బుర్రి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు...

# రూ. 2.51 కోట్ల ఆస్తి పన్ను వసూలు
## మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఎర్లీ బర్డ్ పథకం కింద సుమారు 2,51,87000రూపాయలు ఆస్తి పన్ను వసూలైనట్లు స్థానిక మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ శుక్రవారం విలేఖరులకు తెలిపారు. ఎర్లీ బర్డ్ కింద ఆస్తిపన్ను ముందుగా చెల్లిస్తే వడ్డీ రాయితీ ఉందని విస్తృత ప్రచారం చేయడం జరిగిందని, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎర్లీ బర్డ్ గురించి ప్రచార ఫ్లెక్సీలు కూడ ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ ఏడాది ఆస్తి పన్ను డిమాండ్ రూ.8,77,90,000లు ఇందులో 25శాతం వరకు ఎర్లీ బర్డ్ లో వచ్చిందాన్నారు. ఇందులో 21,625 ఇళ్ల నుండి రూ.3,43,53,000లు, గృహేతర భవనాలు 2,137 ను నుండి రూ.3.10కోట్లు, మిశ్రమ భవనాలు 1,592 నుండి రూ.1,93,99,000లు, కేంద్ర ప్రభుత్వ భవనాలు 155 నుండి రూ23.68లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ భవనాలు 390నుండి రూ.26.66 లక్షలు, జనరల్ వసూళ్లు రూ.10.64లక్షలు వసులయ్యాయని తెలిపారు. ఆస్తిపన్ను మొండి బకాయిదారులపై ద్రుష్టి సారిస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట రెవిన్యూ ఆఫీసర్ టీ. కళ్యాణి, ఆర్ఐలు రవి, రాకేష్ లున్నారు.

# పార్టీ విజయ కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి.
## - కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి అన్నారు.మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లోనే అద్భుతమైన సంక్షేమ పథకాల అమలు చేసిందని తెలిపారు. ఆగస్టు 15 న రైతులకు 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకువెళుందని తెలియజేశారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం అని అన్నారు.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ పరిధిలో వున్నా నియోజకవర్గలలో నకిరేకల్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ వస్తుందాని ధీమా వ్యక్తం చేశారు.విజయం కోసం కార్యకర్తలు సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు.

# వరంగల్ నగరంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించడంలో భాగంగా స్థానిక పోలీసులతోపాటు సెంట్రల్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో మట్టేవాడ, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ కవాతు నిర్వహించారు . వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్న ఈ కవాతు పోచమ్మమైదన్ నుంచి ప్రారంభమైన కవాతు మండిబజార్, చౌరస్తా, వరంగల్ రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ఈ నంద ర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అర్బన్ ప్రజల ఓట్ల శాతం పెంచడంతో పాటు ఎన్నికల వేళ శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకు ఈ పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని. కార్య క్రమంలో డీసీపీ అబ్దుల్ భారీ, ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, సీఆర్. పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ నేతల ఆర్థిక సహాయం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన కోట సైదులు గత వారం క్రితం మరణించగా వారి ఉమ్మడి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 6,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్ , కాల్వపల్లి తండా గ్రామ శాఖ అధ్యక్షులు భదావత్ ప్రతాప్ సింగ్, సీనియర్ నాయకులు వీరేపల్లి రామకృష్ణరావు, దామ సైదులు యాదవ్, జంగిలి లింగయ్య యాదవ్, డాక్టర్ దస్తగిరి, జెట్టి వెంకటయ్య యాదవ్, ఉగ్గిడి అంజయ్య యాదవ్ , బయ్యం నగేష్, బడేటి నాగరాజు యాదవ్ ,దార చింటూ, ఇస్లావత్ కృష్ణ, తలకొప్పుల ప్రశాంత్, కోట సోమయ్య పాల్గొన్నారు.



## పోచన్నపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం...

**జనగామ/ పోచన్నపేట, అక్షిత, ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి, ఆదేశాల మేరకు భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పోచన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అక్కిరెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఇచ్చిన గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలై రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కేంద్రంలో డైనమిక్ లీడర్ రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఎంతో అవసరమని అందుకు ప్రతి కార్యకర్త సైనికులు లాగా పనిచేసి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకొని, ప్రధానమంత్రిగా చేయాలని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కల నిజమైతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలో ఉన్న అన్ని పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు,ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ షురూ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ నియోజకవర్గం ఫెసిలిటేట్ సెంటర్ లో పోస్టల్ బాలట్ వేయుటకు దరఖాస్తు పెట్టుకన్న పోస్టల్ బాలట్ ఓటర్లు ఓటు వేసే ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. మిర్యాలగూడ నియోజక వర్గం, ఇతర నియోజకవర్గం ఎన్నికల అధికారులు, సిబ్బంది శుక్రవారం నుండి ఈ నెల 8 వరకు కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేట్ సెంటర్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ పోస్టల్ బాలట్ ఓటు వినియోగించుకోవాలని ఓటింగ్ ను పరిశీలించిన ఆర్డీఓ జి.శ్రీనివాస రావు కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మ, ఎంఇఓ ఎం. బాలాజీనాయక్, మాస్టర్ ట్రైనర్ బాలు ఉన్నారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందే

**బిఆర్ఎస్ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ వినయ్ రెడ్డి,**

**- అంతర్గత స్నేహితులు వారిని నమ్మకండి**

**- బిజెపికి ఓటేసి ఎంపీగా అరవింద్ ను గెలిపించండి**

**- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**



**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**



ఆర్మూర్, మాక్లూర్, అమ్రధ్,గొట్టుముక్కల గ్రామంలో చాయ్ పే చర్చ ఉపాధిహామీ కూలీల దగ్గరకు వెళ్ళిపార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు వినయ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, వీరి ఇద్దరి మధ్య అంతర్గత స్నేహం ఉందని ఆర్మూర్ అభివృద్ధి బీజేపీ తో నే సాధ్యం అని 10వేల ఇండ్లు ఆర్మూర్ నియోజకవర్గంలో కట్టించే బాధ్యత తనది అని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, అన్నారు. ఎమ్మెల్యే గా ఏ ఒక్క అక్రమం చేసిన అదే రోజు నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను అని ఎమ్మెల్యే గా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటాను అని కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ఉండటం ప్రస్తుత పరిస్థతుల్లో అవసరం అని నిజామాబాద్ లో ఎంపీగా అరవింద్, గెలుపు తో తెలంగాణకు నిధులు ఎక్కువగా వస్తాయి అని కేంద్రం నిధులు మంజూరు చేస్తే రాష్ట్ర అభివృద్ధి నడుస్తుంది అని కాంగ్రెస్, బిఆర్ఎస్ మోసపూరిత వాగ్ధానాలు నమ్మవద్దు అని కేవలం మాటలు మాత్రమే చెప్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్,గంగారెడ్డి,వినోద్ కుమార్ ,కాంచేట్టి పాల్గొన్నారు.

## నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు కేటాయింపు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

నియోజకవర్గాలవారీగా అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల కేటాయింపు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పర్యవేక్షించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం గోడౌన్ లో నియోజకవర్గాలకు అదనంగా కేటాయించిన ఈవీఎంలను ర్యాన్డమైజేషన్ అనంతరం అఖిలపక్ష పార్టీ ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ నియోజకవర్గాల వారిగా పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు ఎన్నికల సెక్షన్ అధికారులు శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతా తెరవాలి

## అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పక్కాగా నమోదు చేయాలి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**





పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోటీలో ఉన్న అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోసం చేసే ఖర్చును చెక్కు లేదా డిడి రూపంలో మాత్రమే చెల్లించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు నియమించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ తెలిపారు. అలాగే ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతాను తెరిచి ఉండాలని తెలిపారు. లోక సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాల తనిఖీలో భాగంగా శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల లెక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు పోటీలో ఉన్న అభ్యర్థులకు వారి ప్రతినిధులకు పలు సూచనలు చేస్తూ అభ్యర్థులు ఎన్నికలు పూర్తి అయ్యేవరకు కేవలం 10000 రూపాయల వరకు మాత్రమే నగదు ఖర్చు చేసేందుకు అవకాశం ఉందని, ఆ మొత్తం సైతం బ్యాంక్ నుండి విత్ డ్రా చేసి ఖర్చు చేయవలసి ఉంటుందని ,పదివేలకు మించి ఎట్టి పరిస్థితుల్లో నగదును ఖర్చు చేయడానికి వీలులేదని, ఖర్చు మొత్తం చెక్కులు లేదా డిడి రూపంలో చేయాలని చెప్పారు. అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలను తూ.చ తప్పకుండా పాటించాలని, అభ్యర్థులు మూడు పర్యాయాలు వారి ఎన్నికల ఖర్చుల వివరాలు ఎన్నికల పరిశీలకులతో తనిఖీ చేయించుకోవాలని ,లేనట్లయితే ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికలలో అనర్హత కింద పరగనించబడతారని తెలిపారు. అసిస్టెంట్ ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సురేష్, అకౌంటింగ్ టీం, పోటీలో ఉన్న అభ్యర్థులు ఉన్నారు.

# నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో :**



నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి పేరు ఖరారైంది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. 2023, నవంబర్ 4వ తేదీన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రాకేశ్ రెడ్డి గులాబీ కండువా కప్పుకున్నారు. రాకేశ్ రెడ్డి సొంతూరు.. హన్మకొండ జిల్లాలోని హాసన్‌పర్తి మండలం వంగపహాడ్. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన రాకేశ్ రెడ్డి.. బిట్స్ పిలానీలో మాస్టర్ మేనేజ్‌మెంట్ స్టడీస్, మాస్టర్స్ ఇన్ ఫైనాన్స్ పూర్తి చేశారు. సిటీ బ్యాంక్ మేనేజర్‌గా, జేపీ మోర్గాన్, ఫేస్‌బుక్ లాంటి పలు అంతర్జాతీయ కార్పోరేట్ కంపెనీల్లో బెంగళూరు, అమెరికాలలో ఏడేళ్ల పాటు ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు చేసిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2013లో బీజేపీలో చేరి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అంచెలంచెలుగా ఎదుగుతూ బీజేపీలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా,రెండు పర్యాయాలు రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేశారు. బీజేపీలో వరంగల్ పశ్చిమ టికెట్ ఆశించిన రాకేష్ రెడ్డి వరంగల్ కేంద్రంగా అనేక ఆధ్యాత్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లోకి చొచ్చుకెళ్ళారు. కానీ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడంతో 2023, నవంబర్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఉన్నత విద్యావంతుడు, మంచి వాగ్ధాటి, క్లీన్ ఇమేజ్‌తో పాటు, క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఫలితాలు రాబట్టగల సమర్థత, కష్టపడి పనిచేసే సొంత టీమ్ ఉంటడం వారికి కలిసొచ్చే అంశాలు. యువతలో, విద్యావంతులలో మంచి పట్టున్న రాకేష్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు, ఫాలోయింగ్ ఉండటంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించారు.

## ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చేర్యాల, మే 3 అక్షిత ప్రతినిధి:**



అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ చేర్యాల మండల సమితి ఆధ్వర్యంలో 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, శుక్రవారం చేర్యాల పట్టణంలోని సంఘం కార్యాలయం ముందు జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్ మాట్లాడుతూ 1959 మే 3న ఢిల్లీ కాన్పూర్ లో భగత్ సింగ్, చేగువేర ఆశయం కోసం ఏర్పడిన అటువంటి యువజన సంఘం అఖిల భారత యువజన సమాఖ్య ,హక్కుల సాధనకై ఆవిర్భవించి నాటి నుంచి నేటి వరకు ఎన్నో పోరాటాలు చేసి హక్కులని సాధించడం జరిగిందని, 65వ వార్షికోత్సవాల సందర్భంగా భగత్ సింగ్ గ్యారెంటీ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలని దేశంలో యువతను విస్మరించి మతోన్మాదం పేరుతో పాలన కొనసాగిస్తున్నా ఈ మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇప్పటివరకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేని నిస్సహాయ పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం వుంది, స్విస్ బ్యాంక్ లో దాచిన నల్ల నల్ల ధనాన్ని వెలికి తీస్తానని చెప్పినటువంటి మోడీ ఇప్పటివరకు దాని ఊసే లేదని విమర్శించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ శ్రమ దోపిడీ చేస్తోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తున్నాయి గంజాయి,మద్యం మత్తులో యువత పెడదారిన పడుతూ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నారు. ఇప్పటికైనా యువత మేలుకొని పోరాటాలు చేసి తమ హక్కులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, భీమనపల్లి వరలక్ష్మి, ఏఐవైఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రఘువీరారెడ్డికి సీపీఐ సంపూర్ణ మద్దతు

**మిర్యాలగూడ అక్షిత ప్రతినిధి :**

నియోజకవర్గ సిపిఐ ముఖ్య నాయకులు కార్యకర్తలు కలిసి ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి నల్లగొండ నియోజకవర్గం చేస్తున్న కుందూరు రఘువీరారెడ్డిని కలిసి సంపూర్ణ మద్దతును తెలిపారు. ఆయన గెలుపుకు సిపిఐ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు ఎండి.సయీద్ ధీరావత్ లింగనాయక్, జిల్లా యాదగిరి, రైతు సంఘం నాయకులు బిల్లా కనకయ్య వలపట్ల వెంకన్న, రామలింగం, మహిళా సంఘ నాయకులు దుర్గమ్మ, షమీం, పద్మ, బంటు రాజేశ్వరి, లింగంపల్లి సైదమ్మ, గువ్వల వెంకటయ్య, చింతమల రాములు, శాంతమ్మ, ఉదయ్, వెన్నెల ఎంకన్న పాల్గొన్నారు



## రాహుల్ గాంధీ సంతకం ఫోర్జరీ చేస్తే నాకు పార్టీ బి పామ్ ఇస్తుందా....?కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

నేను రాహుల్ గాంధీ సంతకం ఫోర్జరీ చేస్తే నాకు పార్టీ బి పామ్ ఇస్తుందా అని కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి బూర నర్సయ్య గౌడ్ ను ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక దీప్తి హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూర నరసయ్య బుర్ర లేకుండా మాట్లాడుతున్నాడని అన్నారు. ఎంపీ గా ఉన్న సమయంలో నువ్వు తెచ్చిన నిధుల పైన శ్వేతాపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బూర నర్సయ్య గౌడ్ ప్రచారం లో ఏడూ నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్థులు ఎందుకు ప్రచారంకి రావడంలేదని ప్రశ్నించారు. కులం , మతం అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తుండని విమర్శించారు. పసుమముల గ్రామంలో సర్వే 106 భూమి ఏడూ ఎకరాల భూమికి ఎల్ ఓ సి ఇచ్చిన ఘనుడు బూర అన్నారు.



2014 విభజన చట్టం ప్రకారం తెలంగాణ ఎయిమ్స్ వచ్చిందని ఎయిమ్స్ రాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నం చేశాడని చెప్పారు. భువనగిరి ఎంపీ గా కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధుల కోసం ,అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి మోడీ కలిసి పనులు చేశాడని చెప్పారు. నువ్వు ఎంపీగా ఉండి ఎన్నిసార్లు ప్రధాన మంత్రి కలిశావని ప్రశ్నించారు. కులమతాలకు అతీతంగా కోమటిరెడ్డి బ్రదర్స్ పనిచేస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావాలంటే నన్ను ఎంపీ గా గెలిపించండని కోరారు. ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంట సేపటిలో ఎమ్మెల్యేలకు ప్రజలకు అందుబాటులో ఉంటుండని నేను దొంగను,ఫోర్జరీ చేసిన వ్యక్తి అయితే నాకు టికెట్ ఇస్తారా..?నేను తప్ప చేస్తే మా పార్టీ వాళ్లు నాకు టికెట్ రాకుండా చేసేవాళ్ళు అన్నారు. మోడీ పదేళ్లు పాలనలో తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిందన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రజల సొమ్మును దొచ్చుకుంటే మోడీ ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ నిధులు కావాలని మోడీని అడిగిన దాఖలాలు లేవన్నారు. బిజెపి ,బీఆర్ఎస్ ఇద్దరు అభ్యర్థులకు భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి పైన చిత్తశుద్ధి లేదన్నారు. చేనేత కార్మికులకు జిఎస్టి వేసి వాళ్ళను బ్రతకాకుండా చేశారని చెప్పారు. రష్యా,చైనా దేశాలలో ప్రధాన మంత్రుల రాజ్యాంగం మార్చి పర్మినెంట్ ప్రధానమంత్రిగా ఉండాలని మోడీ చూస్తుండని చెప్పారు. నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అత్యంత సన్నితుడనయితే భువనగిరి పార్లమెంట్ ప్రజలకు మంచిదేగా అబివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, టిపిసిసి సభ్యులు రామ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ లక్ష్మి, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# హరిహరవీరమల్లు టీజర్ విడుదల

## క్రిష్ స్థానంలో జ్యోతికృష్ణ డైరెక్షన్

పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' తొలిసారి నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఈ చిత్రం మొదలైంది. మెగా సూర్య ప్రొడక్షన్స్‌పై ఏఎమ్ రత్నం నిర్మాతగా ఈ చిత్రం ఇప్పటికే 50 శాతం చిత్రీకరణ పూర్తి చేసుకుంది. సినిమా ప్రారంభమై దాదాపు మూడేళ్లు కావొస్తున్నా... ఇంకా ఓ కొలిక్కి రాలేదు. కారణం పవన్ జనసేన పార్టీ పనుల్లో నిమగ్నం కావడం, ప్రచారంలో బిజీ కావడం. దర్శకుడు క్రిష్ మాత్రం మూడేళ్ల ఇదే ప్రాజెక్ట్ మీద ఉన్నారు. ఇంకా లేట్ అవుతున్న నేపథ్యంలో ఆ గ్యాప్‌లో క్రిష్ అనుష్కాశెట్టితో ఓ సినిమా మొదలుపెట్టారు. తాజాగా గురువారం 'ధర్మం కోసం యుద్ధం - 2024' అనే ట్యాగ్‌లైన్‌తో 'హరిహర వీరమల్లు' చిత్రం అప్‌డేట్ ఇస్తూ పవర్‌ఫుల్ టీజర్‌ను విడుదల చేశారు. తాజా పోస్టర్‌లో చిన్న మార్పు కనిపించింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి పక్కన మరో దర్శకుడి పేరు వచ్చి చేరింది. ఎ.ఎం రత్నం తనయుడు జ్యోతి కృష్ణ పేరు దర్శకత్వ విభాగంలో చేరింది. దీనిపై నిర్మాణ సంస్థ క్లారిటీ కూడా ఇచ్చింది. 'ఎనక్కు 20 ఉనక్కు 18', 'నీ మనసు నాకు తెలుసు',




'ఆక్సిజన్' వంటి చిత్రాలను తెరకెక్కించిన జ్యోతికృష్ణ పలు చిత్రాలకు రచయితగా కూడా పనిచేశారు. 'ఆ అనుభవంతో ఆయన 'హరిహర వీరమల్లు' చిత్రం మిగతా షూటింగ్‌ను, నిర్మాణానంతర కార్యక్రమాలను క్రిష్ పర్యవేక్షణలో పూర్తి చేస్తారని పేర్కొన్నారు. అంతే కాదు ఈ ఏడాది చివర్లో సినిమాను విడుదల చేస్తామని కూడా ప్రకటించారు.



# రాజమౌళి- మహేశ్ బాబు కాంబినేషన్

నిర్మాత కె.ఎల్ నారాయణ రాజమౌళిదర్శకత్వంలో మహేష్‌బాబు హీరోగా 'ఎస్ఎస్ఎంబి 29 చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'హలో బ్రదర్', 'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు', 'సంతోషం' వంటి హిట్ చిత్రాలను నిర్మించిన ఆయన సుదీర్ఘ విరామం తర్వాత ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గతంలో ఓ సందర్భంలో మహేష్, రాజమౌళి కలయికలో భారీ బ్జడెట్ చిత్రం చేయబోతున్నాం అని వెల్లడించారు కానీ అంతకుమించి ఆ సినిమా గురించి ఎక్కడా నోరు మెదపలేదు. తాజాగా ఆయన ఓ వేదికపై రాజమౌళికి కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన మాట నిలబెట్టుకున్నారని నిర్మాత కె.ఎల్. నారాయణ అన్నారు. ఎస్ఎస్ఎంబి 29 చిత్రాన్ని వాళ్లే స్వయంగా ప్రకటించి, పనిపై ఉన్న నిబద్ధతను చాటారని కొనియాడారు.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఉద్దేశపూర్వకంగా నిర్మాతగా విరామం తీసుకోలేదన్నారు. రాజమౌళి– మహేశ్ బాబు కాంబినేషన్ సినిమాను 15 ఏళ్ల క్రితమే ఫిక్స్ చేశాం. ఇప్పుడు వాళ్లిద్దరి క్రేజ్ మరో స్థాయిలో ఉంది. అయినా ఇచ్చిన మాటకు కట్టుబడి నాకు సినిమా చేస్తున్నారు. నేను చెప్పకపోయినా 'దుర్గా ఆర్ట్స్ బ్యానర్'లో మూవీ తీయనున్నట్లు వాళ్లే ప్రకటించారు. అందుకు వాళ్లకి కృతజ్ఞుడిని. రాజమౌళికి హాలీవుడ్ నుంచీ ఆఫర్లు వచ్చాయి. వాటిని కాదనుకుని నా కోసం సినిమా చేస్తున్నారు. రెండు నెలల నుంచి ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. నిర్మాతలు కథా చర్చల్లో పాల్గొనరు అనే మాట ఇండస్ట్రీలో ఎక్కువ వినిపిస్తుంటుంది. అది అందరి విషయంలో నిజం కాదు. రాజమౌళి ప్రతి విషయాన్ని నిర్మాతలతో పంచుకుంటారు. పేపర్ వర్క్ చేస్తున్నప్పుడే క్లారిటీ ఉండడం మంచిదనే ఉద్దేశంతో ఏమైనా సందేహం ఉంటే చెప్పమని అడుగుతారు. చిన్న పాయింట్‌నీ కూడా ఆయన ఎంత క్షుణ్ణంగా పరిశీలిస్తారో దగ్గర ఉండి గమనించా. పాత్రకు తగ్గట్టు మహేశ్ తనని తాను మలుచుకుంటున్నారు. ఆగస్టు లేదా సెప్టెంబరులో చిత్రీకరణ ప్రారంభమవుతుంది. ఆస్కార్ విన్నింగ్ చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత వస్తున్న చిత్రం కాబట్టి ఆ అంచనాలను దృష్టిలో పెట్టుకునే ప్రణాళిక చేసుకున్నాం. స్టోరీ బాగుంది. బ్జడెట్‌ని ఇంకా డిసైడ్ చేయలేదు. ప్రొడక్టుకు ఎంత అవసరమో అంత ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం అని అన్నారు.



# టిల్లూ క్యూబ్‌లో పూజా హెగ్డే

అగ్ర కథానాయిక పూజాహెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. వరుస పరాజయాలతో ఈ భామ కెరీర్ సాగుతున్నది. ప్రస్తుతం సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చి కుటుంబ సభ్యులతో విరామ సమయాల్ని గడుపుతున్నది. తాజా సమాచారం ప్రకారం తెలుగు ఇండస్ట్రీ నుంచి ఈ అమ్మడు ఓ గుడ్‌న్యూస్‌ను అందుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..టిల్లు, టిల్లు స్వేర్ చిత్రాలు యువతరంలో మంచి ఆదరణ దక్కించుకున్నాయి. టిల్లు పాత్రలో హీరో సిద్ధు జొన్నలగడ్డ తనదైన మేనరిజమ్స్, హైదరాబాదీ కామెడీతో ఆకట్టుకున్నారు. ఈ రెండు చిత్రాలకు కొనసాగింపుగా 'టిల్లు క్యూబ్' తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా పూజాహెగ్డేను ఎంపిక చేసినట్లు తెలిసింది. డీజే టిల్లు, టిల్లు స్వేర్ చిత్రాల్లో కథానాయిక పాత్రలకు చాలా ప్రాధాన్యత ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడో భాగంలో పూజహెగ్డేను కథానాయికగా తీసుకోబోతున్నారని వార్తలొస్తున్నాయి. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.



# తలైవా జీవితం ఆధారంగా చిత్రం

అభిమాన హీరోను తెరపై చూస్తే ఫ్యాన్స్ ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ఇక వారు చేసే యాక్షన్ వెండితెరపై ఆవిష్కరించ చేస్తే ఆనందంలో మునిగి తేలుతుంటారు ప్రేక్షకులు. తాము అభిమానించే హీరో జీవితం తెరపైకి వస్తే సినీ ప్రియులకు పండగే. బాలీవుడ్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలతో దర్శకనిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్న సాజిద్ నదియావాలా అలాంటి ప్రయత్నంలోనే ఉన్నారు. ప్రస్తుతం ఆయన తమిళ అగ్ర నటుడు అగ్ర కథానాయకుడు రజనీకాంత్ బయోపిక్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. 'సాజిద్ కేవలం రజనీకాంత్ నటనకు మాత్రమే కాదు. ఆయన వ్యక్తిత్వానికి కూడా వీరాభిమానులుంటారు. ఆయన చేసే సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం. అయితే ఆయన గురించి పూర్తి విషయాలు ఎవరికీ తెలియదు. అందుకే ఆయన జీవితాన్ని తెరపై చూపించాలని సాజిద్ నిర్ణయించు కున్నారని సన్నిహిత వర్గాలు తెలిపాయి. బస్ కండక్టర్ నుంచి సూపర్ స్టార్ వరకూ ఆయన ఎలా ఎదిగారు, ఎక్కే ఒక్కో మెట్టులో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు అన్నది సినిమాగా తీర్చిదిద్దడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన ఈ కథపై చర్చలు చేస్తునట్లు, ఆయన కుటుంబంతో చర్చలు జరుపుతున్నారని' అని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ పనులు కూడా మొదలయ్యాయట.గతేడాది 'జైలర్'తో భారీ విజయం అందుకున్నా తలైవా ఈ ఏడాది తన కూతురు దర్శకత్వంలో వచ్చిన లాల్ సలామ్ చిత్రంతో పరాజయాన్ని చవిచూశారు. ప్రస్తుతం ఆయన వేట్టయాన్' చిత్రంతో బిజీగా ఉన్నారు. టి.జె జ్ఞానవేల్ ఈ చిత్రానికి దర్శకుడు.





# నేడు విడుదలవుతున్న ఆ ఒక్కటీ అడక్కు

అల్లరి నరేశ్ హీరోగా మల్లి అంకం తెరకెక్కించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు' ఫరియా అబ్దుల్లా కథానాయిక. వెన్నెల కిశోర్, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా మే 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడివి శేష్ అతిథిగా హజరయ్యారు. 'డైరెక్టర్‌గా మల్లికి ఇది తొలి సినిమా. నేను ఇప్పటివరకు 32మంది దర్శకులతో వర్క్ చేశాను. వాళ్లందరూ రిలీజ్‌కు ముందు ఒత్తిడి గురయ్యేవారు. కానీ, మల్లి మాత్రం నవ్వుతూ ఉన్నారు. అలా ఉండడం చాలా గ్రేట్. నిర్మాత ఖర్చు విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఫరియా అబ్దుల్లాతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఆమె ఉన్నత స్థానాలకు వెళ్లాలి. 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమా అందరినీ నవ్విస్తుంది. పెళ్లికాని వాళ్లు, సంబంధాలు వెతుకుతున్న వాళ్లు అందరూ ఈ చిత్రం చూడాలి. పెళ్లి పేరుతో జరుగుతోన్న మోసాలను ఇందులో చూపించాం. మీ అందరూ కూడా తెలుసుకోవాలి. మే3 థియేటర్‌కు వచ్చి సినిమా చూసి ఎంజాయ్ చేయండి' అని అల్లరి నరేశ్ కోరారు. అడివి శేష్ మాట్లాడుతూ..'నరేశ్ నాకు మంచి ఫ్రెండ్. నా మొదటి సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఆయనే గెస్ట్‌గా వచ్చారు. నరేశ్ అంటే నాకు ఇంట్లో వాళ్లతో సమానం. ఫరియా అబ్దుల్లా మంచి అమ్మాయి. ఈ చిత్రబృందంలో చాలామంది నా కెరీర్ ప్రారంభంలో సపోర్ట్ చేశారు. అందుకే ఈ సినిమా నాకూ ప్రత్యేకమైనది. ఈ చిత్రం ప్రేక్షకాదరణ సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు.

# నా బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెలు వణుకుతున్నాయి : కేసీఆర్

**రామగుండం,అక్షిత ప్రతినిధి :**

నా బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెలు వణుకుతున్నాయని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఇద్దరు కుమ్మక్కై నన్ను నిలువరించాలని నా ప్రచారంపై నిషేధం విధించారు అని కేసీఆర్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రామగుండంలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. 48 గంటల తర్వాత నిషేధించబడిన నా గొంతు మళ్లీ మాట్లాడుతుంది. నేను ఏం చేశానని నా గొంతును ఆపారు. ఎందుకు కోసం నా గొంతను నొక్కేశారు. ఈ రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వడం లేదని, గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల బిల్లులు చెల్లించడం లేదని, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుం టున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తే.. మీరు మొన్నటిదాకా దొబ్బితన్నది చాలాదా..? అని కాంగ్రెస్ నాయకుడు మాట్లాడిండు. నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకోండి అని ఆ కాంగ్రెస్ నేత మాట్లాడారు. చేనేత కార్మికులంటే అలకగా కనబడు తున్నారా..? అని కోపంలో ఒక మాట మాట్లాడాను. రూ. 370 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయా లని అడిగితే నిరోధ్‌లు అమ్ముకోండి అంటే కోపంతో ఒక మాట అన్నాను అని కేసీఆర్ తెలిపారు.నేను బస్సు యాత్ర చేపట్టిన తర్వాత కాంగ్రెస్, బీజేపీకి గుండెలు వణుకుతున్నాయి. ఇద్దరు కుమ్మక్కై నిలువరించాలని కుట్ర చేశారు.. ప్రచారంపై బ్యాన్ పెట్టారు. నేను ఇక్కడికి 2 గంటల ముందే ఉంచాను. బ్యాన్ ఉన్నందుకు 8.15 తర్వాత బయటకు వచ్చాను. రాజకీయాల్లో మతం గురించి మాట్లాడటం ఎన్నికల నిబంధనలకు విరుద్ధం. కానీ అమిత్ షా తన చేతిలో దేవుడి బొమ్మ పెట్టుకుని మాట్లా డుతుంటే ఈసీకి కనిపించదు. ప్రధాని మోదీ హిందూవులు ముస్లింలు అని మాట్లాడితే ఈసీకి కనిపించదు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఏం చేశావని అడిగితే గుడ్లు పీకి గోలీలు ఆడుతాం, పండవెట్టి తొక్కుతాం అని మాట్లాడితే ఈసీకి కనబడదు. చేనేత కార్మికుల పక్షాన మాట్లాడితే ఈ రకంగా బ్యాన్ చేశారు. ఎన్నికల్లో ఏ పార్టీ గెలవాలనేది ప్రజలే నిర్ణయిస్తారు అని కేసీఆర్ పేర్కొన్నారు.

# కరెంట్ కోతలు లేవు

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో కరెంట్ కోతలు లేనే లేవని, పీక్ డిమాండ్ లో కూడా నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేస్తుండగా బిఆర్ఎస్ నేతలు రాజకీయ పబ్బం గడుపు కోవడానికి అసత్య ప్రచారం చేయడాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు తప్పుపట్టారు.. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతదని అసెంబ్లీ ఎన్నికల ముందు బి ఆర్ ఎస్ నేతలు చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టి ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణ ప్రజలు తిరస్కరించిన బీఆర్ఎస్ పార్టీ నేతలకు మాత్రం ఇంకా బుద్ధి రాలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ లబ్దికోసం బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ పడితే అక్కడ వాళ్ల మీటింగ్లు, ప్రెస్మీట్లలో కరెంట్ కట్ అయినట్లు.. వాళ్లకు వాళ్లే నాటకాలు సృష్టిస్తున్నారని తెలిపారు. సూర్యాపేటలో, మొన్న మహబూబ్నగర్ కేసీఆర్ ఉన్నప్పుడే కరెంటు పోయిందని సోషల్ మీడియాలో లేని పోని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని వెల్లడించారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చినప్పటి నుంచి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ కరెంట్ కోతలు లేవన్నారు. ఎక్కడైనా సాంకేతిక కారణాలతో అంతరాయం తలెత్తినా.. వెంటనే విద్యుత్తు సిబ్బంది అక్కడ విద్యుత్తు సరఫరాను పునరుద్ధరిస్తున్నారని చెప్పారు. ఎక్కడైనా విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే వాటిని కూడా ఉపేక్షించటం లేదన్నారు. వెంటనే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సిబ్బందిపై చర్యలు తీసుకుంటే కూడా బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేస్తూ తప్పు పట్టడం దురదృష్టకరమన్నారు. విద్యుత్తు పేరు మీద రాజకీయ పబ్బం గడుపుకోవాలనే ఆరాటం తప్పా, ప్రజలకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేయాలనే ఇష్టం లేనట్టుగా కనిపిస్తుంది అన్నారు. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు రాష్ట్రమంతటా అయిదు నెలల్లో చేసిన విద్యుత్తు సరఫరా, గత ప్రభుత్వం ఇచ్చిన దాని కంటే ఎక్కువ విద్యుత్తును సరఫరా చేశామని వివరించారు. 2022 డిసెంబర్ నుంచి 2023 ఏప్రిల్ వరకు మొత్తం 36,207 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా జరుగగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 డిసెంబర్ నుంచి 2024 ఏప్రిల్ 30 వరకు 38, 155 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా చేశామని తెలిపారు. ఒకే రోజున గరిష్టంగా 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్ విద్యుత్ సరఫరా చేసిన చరిత్ర తమ ప్రభుత్వాన్నిదని వెల్లడించారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేయడంతో విద్యుత్తు డిమాండ్ సహజంగానే పెరిగిపోతుంద న్నారు. అక్కడక్కడ లోడ్ పెరిగితే ఒక్కోసారి ట్రిప్పు అవటం, సాంకేతిక అవాంతరాలు తలెత్తుతాయన్నారు. వాటిని ఎప్పటికప్పుడు మా విద్యుత్తు సిబ్బంది సమర్థవంతంగా అధిగమిస్తూ ప్రజలకు అసౌకర్యం లేకుండా సత్వర సేవలు అందిస్తున్నారని తెలిపారు.

**Format C-1**

(for Candidate to publish in News Papers, TV)

**Declaration about Criminal Cases:**

(As Per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors.Vs, Union of India &Anr.)

Name and address of Candidate: **VASKULA MATTAIAH**, HNO.4-153, Yadgaripally, Miryalaguda Rural, Nalgonda Dt. Telangana

Name of Political Party : **MARXIST COMMUNIST PARTY OF INDIA (UNITED)**
Name of Election : **GENERAL ELECTIONS TO LOK SABHA -2024**
Name of Constituency : **13- NALGONDA PARLIAMENTARY CONSTITUENCY**

I, **VASKULA MATTAIAH**, a candidate for the above-mentioned election, declare for Public information the following details about my Criminal antecedents:

**(A) Pending Criminal Cases:**

| SL No. | Name of Court | Case No. and Dated | Status of Cases | Section(s) of Acts Concerned and Brief Description Offences (s) |
|---|---|---|---|---|
| 1. | First Addl. Magistrate Court Miryalaguda | Cr.No.56/2024 Dt. 05.03.2024 | Pending | U/s 341, 506R/w 34 IPC |
| 2. | JFCM, NIDMANOOR | Cr.No.76/2017 Dt.28.08.2017 | Pending | U/s 341,188,143 R/w 149 IPC |

**B) Details about cases of conviction for criminal offences:**

| SL No. | Name of Court & Date(s) of Order(s) | Description of offences(s) & punishment imposed | Maximum punishment Imposed |
|---|---|---|---|
| 1. | NIL | NIL | NIL |

**Sd/- VASKULA MATTAIAH**

**MARXIST COMMUNIST PARTY OF INDIA (UNITED), 13- NALGONDA PARLIAMENTARY CONSTITUENCY , TELANGANA STATE**

# భవన కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన భవన కార్మికులు...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుడైన రాగిచెట్టి కిషన్ భార్య రాగిచెట్టి భాగ్యమ్మ అనారోగ్యంతో గతవారం మరణించగా, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాగిచెట్టి కిషన్ కుటుంబాన్ని పరామర్శించి 11,500రూపాయలు, ఆర్థిక సాయం అందించారు, అనంతరం మాట్లాడుతూ భావన నిర్మాణ కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చిన తమ సంఘం ,తమకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, గంధమల్ల కిష్టయ్య, అల్వాల రాజు, కొల్లూరు రవి, ఉప్పరి నరసయ్య, అల్వాల ఉప్పలయ్య, కిష్టయ్య, మధురెడ్డి, కుకుడాల పుల్లయ్య, కుక్కుడాల పాండురంగం, రాగిరి మురళి, టేకులపల్లి సంపత్, గంధమల్ల నరేష్, ఇరుగు మహేందర్, గుడ్ల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం ..వికారాబాద్ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి




**వికారాబాద్ జిల్లా :అక్షిత బ్యూరో :**

వికారాబాద్ నియోజకవర్గంలో వికారాబాద్ మునిసిపాలిటీ 32 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తరపున వారి సతీమణి టిటిడి బోర్డు మెంబర్ సీత రెడ్డి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ కుమార్ పాల్గొన్నారు వికారాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు మరియు 32వ వార్డ్ ఇంచార్జ్ బాదం అశోక్ మరియు జిలాని వారి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ఈ ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ చేరికలు



**చేర్యాల,మే 3 అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు, శుక్రవారం కాంగ్రెస్ జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షం లో చేర్యాల పట్టణ మరియు మద్దూర్ మండలం లోని సలాక్ పూర్, గాగిలాపూర్, దుల్మిట్టా మండల%శీ%లోని బెక్కల్, హనుమతాండ, లింగాపూర్ తదితర గ్రామాలతో పాటు, చేర్యాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం, గాగిల్లాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి బాలయ్య, పార్టీ నాయకులు కనక చంద్రం, సుంకోజ్ శ్రీశైలం, నారదాసు మహేందర్, మరియు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు మురిపెం.....!

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రసాద విక్రయశాల ఒక్కరోజు సంబరం మాత్రమే. గడచిన ఆదివారం మాత్రమే తెరచిన అధికారులు అనంతరం మూసివేశారు. వేసవి సెలవులు కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉన్నా విక్రయశాల తెరవడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి ఉచిత క్యూలైన్ పక్కన ఏర్పాటు చేసిన విక్రయశాలను తెరవాల్సిందిగా కోరుతున్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శనివారం, 4 మే 2024 | పేజీలు : 8

## తెలంగాణా కు కేసీఆర్ శ్రీరామరక్ష



వార్త 2లో

# నోడల్ అధికారులు విధులు తూ.చ తప్పకుండా నిర్వహించాలి



## కలెక్టర్ హరి చందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికకు నియమించబడిన నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులు తూ.చ తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఆదేశించారు.శుక్రవారం రాత్రి ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శాసన మండలి ఉప ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం అయ్యారు.పార్లమెంటు ఎన్నికల మాదిరిగానే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో సైతం నోడల్ అధికారులది ముఖ్యపాత్ర అని, ముఖ్యంగా ప్రతినోడల్ అధికారి పార్లమెంటు ఎన్నికల్లో నిర్వహించినట్లుగానే వారి విధులను నిర్వహించాలని అన్నారు .అయితే అధికారులు వారి జిల్లాతో పాటు, 12 జిల్లాలకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, నివేదికలు, రిపోర్టులను సైతం అన్ని జిల్లాల సంబంధిత అధికారులతో అనుసంధానం చేసుకొని, సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పోలింగ్ సిబ్బంది నియామకం, శిక్షణ, బ్యాలెట్ పేపర్ ముద్రణ,బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు, హెూం ఓటింగ్, అవసరమైన మెటీరియల్, ఎక్స్పెండిచర్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎం సి ఎం సి తదితర అంశాలపై ఆమె నోడల్ అధికారుల వారీగా సమీక్షించారు. పార్లమెంట్ ఎన్నికల తో పాటు, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎవరు ఎండ తీవ్రత వల్ల వడ దెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన తాగునీరు, మజ్జిగ వంటివి ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని అన్నారు.అవసరమైన సిబ్బందిని ముందుగానే రిజర్వ్ చేసుకోవడంతో పాటు, అవసరమైన సామాగ్రిని సైతం ముందే సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఎం ఎల్ సి ఎన్నికలలో ఇబ్బందులు కలగాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు .వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టబద్రుల నియోజకవర్గం సహాయ రిటర్నింగ్ అధికారి, ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డి ఎఫ్ ఓ రాజశేఖర్, నోడల్ అధికారులు హాజరయ్యారు.





## కారే రావాలి.. సారే కావాలి..

వార్త 8లో



## సిపియం అభ్యర్థి గెలుపుకై జరిగే రోడ్ షో జయప్రదం చేయండి

వార్త 8లో

# దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెడుతున్న మోడీ



వార్త 2లో



## ఆదరించండి.. అండగా నిలువండి.. ఎంపీగా గెలిపించండి

వార్త 3లో



## ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

వార్త 8లో

# దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెడుతున్న మోడీ

**పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నాలుగు ముక్కలవుతుంది**

**46 జీవోపై వచ్చే అసెంబ్లీలో కమిటీ వేసి రద్దు చేస్తాం**

**ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలి**

**రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ఎమ్మెల్సీగా గెలిపిస్తే రాజకీయాలలో సమూల మార్పులు తీసుకువస్తా**

**ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న**

**నల్గొండ అక్షిత బ్యూరో**

మోడీ ప్రభుత్వం దేశ సంపదనంతా ఆదాని,అంబానీలకు దోచిపెడుతుందని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టబద్ధుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్ సందర్భంగా శుక్రవారం నల్గొండలోని ఏచూరి గార్డెన్స్ లో జరిగిన సమావేశంలో



మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసంక్షేమ ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు.ఇచ్చిన 5 గ్యారంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్నామని అన్నారు.అధికారం కోల్పోయిన తర్వాత కెసిఆర్ ,కేటీఆర్ లు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు.పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆ పార్టీ నాలుగు ముక్కలవుతుందని వ్యాఖ్యానించారు.అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ప్రజల సొమ్మును దోచుకోవడంతో కూతురు కవిత జైలుకెళ్ళిందని,వారు కూడా జైలుకెళ్లక తప్పదని



అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ లకు ఒక్క సీటు కూడా రాదని తెలిపారు.పట్టబద్ధుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తనకున్న ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చి ఎమ్మెల్సీగా పోటీ చేయడం మామూలు విషయం కాదన్నారు.ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను లక్ష మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని కోరారు.జీవో 46తో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఈ జీవోపై కమిటీ వేసి రద్దు చేస్తామని స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఎమ్మెల్సీగా ఒక్క అవకాశం ఇస్తే రాజకీయాలలో సమూల మార్పులు తీసుకువస్తానని స్పష్టం చేశారు.గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో,అవినీతి సొమ్ముతో గెలుపొందాడని విమర్శించారు.గెలిచిన తర్వాత చేతకాక నిరుద్యోగులను వంచనకు గురి చేశాడని ధ్వజమెత్తారు.గ్రాడ్యుయేట్లంతా ఈ ఎన్నికలలో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న తన కుటుంబానికి ఉన్న ఒక కోటి 50 లక్షల రూపాయలను ప్రభుత్వానికి రాసిస్తున్నట్లు ప్రకటించారు.తనకు మద్దతునిస్తున్న రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు,విద్యార్థి సంఘాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పాల్గొని ప్రసంగించగా, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ, ఖమ్మం,వరంగల్ జిల్లాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ట్రస్మా సంఘం నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పాల్గొన్నారు.



# తెలంగాణాకు కేసీఆర్ శ్రీరామరక్ష

**ఆడపడుచులకు ఇస్తామన్న తులం బంగారం ఏమైంది**

**కాంగ్రెస్‌ను నమ్మద్దు.. బీజేపీ మాయలో పడద్దు**

**ప్రశ్నించే గొంతుకకు అవకాశమివ్వండి**

**సునీత జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

అభివృద్ధి అంటే కేసీఆర్ సర్కారుదే అనీ,తెలంగాణ ప్రజల ప్రయోజనాలను ఎల్లప్పుడూ కాపాడేది కేసీఆరే అని మాజీ మంత్రి,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి సునీత జగదీష్ రెడ్డి అన్నారు.నల్లగొండ లోక్ సభ బిఆరెస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కి మద్దతుగా సూర్యాపేట లో గడప గడప ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పట్టణం లోని 38,35 వార్డ్ లలో బిఆర్ఎస్ శ్రేణుల తో కలిసి నిర్వహించిన సునీతమ్మ ప్రచారానికి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఆరు గ్యారెంటీలంటూ మభ్యపెట్టి ప్రజలను కాంగ్రెస్ నిలువునా మించింది అన్నారు. కళ్యాణ లక్ష్మీ ద్వార ఆడపడుచులకు ఇస్తామన్న తులం బంగారం ఏమైంది, పెంచుతామన్న పెన్షన్ లు ఎక్కిడికి పోయినవి అంటూ ప్రశ్నించారు.కాంగ్రెస్‌ను నమ్మద్దు.. బీజేపీ మాయలో పడద్దు అనీ ప్రజలకు సూచించారు.
తెలంగాణా కు కేసీఆర్ ఏ శ్రీరామరక్ష అన్నారు.

**రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ తరుపున మీ పక్షాన**

ప్రశ్నించే గొంతుకగా కంచర్ల కృష్ణారెడ్డి గారికి అవకాశమివ్వండి అంటూ కోరారు.ఉత్తమాటలు.. ఉద్దెరహామీలు ఇచ్చిన కాంగ్రెస్‌ను మరోసారి నమ్మి మోసపోవద్దని, పదేళ్ల పాలనలో తెలంగాణకు అన్యాయం చేసిన బీజేపీ మాయలో పడొద్దని ప్రజలకు క సూచించారు.రాష్ట్రంలో అభివృద్ధి అంటే కేసీఆర్ సర్కార్‌దేనని, పదేండ్ల పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పనైపోయిందని తీవ్రంగా విమర్శించారు. తాము ఓటు ఎందుకు వేశామని ప్రజలు బాధపడుతున్నారని, నాలుగు నెలల్లోనే అసహ్యించుకునే దుస్థితి వచ్చిందన్నారు. మన హక్కులు మనకు దక్కాలన్నా, న్యాయంగా నిధులు రావాలన్నా కారు గుర్తుకు ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డి నీ పార్లమెంట్‌కు పంపాలని కోరారు.కేసీఆర్ పాలనలో పుష్కలంగా సాగునీరు, కరెంట్ ఇచ్చారని, రైతుబంధు సకాలంలో అందించారని, పేదల సంక్షేమానికి అనేక పథకాలతో చేయూతనిచ్చి ఆదర్శంగా నిలిచామని గుర్తు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పేరు మల అన్నపూర్ణమ్మ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ బి ఆర్ ఎస్ నాయకులు ఆకులు లవకుశ జానీ నాగన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆదరించండి..అండగా నిలువండి..ఎంపీగా గెలిపించండి

- కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..
- ఎంపీ అభ్యర్థి తాటిపత్రి జీవన్ రెడ్డి,
- బిజెపి బిఆర్ఎస్ పార్టీలను నమ్మకండి.
- ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ రెడ్డి



**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ లో భాగంగా ఉపాధి హామీ కూలీలను ఎంపీ అభ్యర్థి ఆప్యాయంగా పలుకరిస్తూ.ఆత్మీయంగా మాట్లాడారు. వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.అండగా నిలువాలని ఎంపిగా గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు.రోజు వారి వేతనం 400 లకు పెంచుతామని ఇంటింటా తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని కాంగ్రెస్ కార్యకర్తలు పరిశీలించి అర్హులందరికీ పథకాలు అందించాలని జీవన్ రెడ్డి, దిశా నిర్దేశం చేశారు.గ్రామీణ నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో సోనియా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందించారు.అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం ప్రారంభిస్తే బిజెపి ప్రభుత్వం కూలీలకు చెల్లించే వేతనంలో కోతలు పెడుతోంది.ప్రతి కుటుంబానికి ఏడాదికి వంద రోజులు పనులు కల్పించాలనే నియమాన్ని బీజేపీ ప్రభుత్వం తుంగలోతొక్కి పని దినాలు తగ్గించింది.ఏటా ఉపాధి హామీ పథకం నిధులు పెంచాల్సి ఉండగా, నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తున్నారు.మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసే ప్రమాదం ఉంది.ప్రజలు బిజెపి మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని మహిళలను వేడుకొన్నారు. పనిచేసే చోట మౌలిక వసతులు.ఉపాధి కూలీలను తరలించేందుకు రవాణా సౌకర్యం కల్పిస్తాం.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పిస్తాం.గతంలో రుణమాఫీ చేసినం..వచ్చే ఖరీఫ్ నాటికి 2 లక్షలు మాఫీ చేస్తాం.ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు పదేళ్లుగా భర్తీ చేయడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగాలు భర్తీ చేస్తాం.వేసవిలో కులీలకు 35 శాతం అదనంగా బోనస్ చెల్లిస్తాం.ప్రతి ఉపాధి హామీ కూలికి రోజువారి వేతనం 400 అందిస్తామని భరోసానిచ్చారు.బిజెపి కుట్రలు ఇక పై కొనసాగాయి..ఆడ బిడ్డలు కాంగ్రెస్ వెంటే ఉన్నారు.ప్రతి ఉపాధి హామీ కూలికి ఏటా రు.40 వేలు ప్రయోజనం కల్పిస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ కు ఓటేసి,ఎంపీ గా గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను జీవన్ రెడ్డి,వినయ్ రెడ్డి, కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులుముఖ్య అతిథిగా రాష్ట్ర మార్కుఫెడ్ చైర్మన్ గంగారెడ్డి, పాల్గోన్నారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ మారా చంద్రమోహన్,మాజి జడ్పీ చైర్మన్ గంట సదానందం, ఆర్మూర్ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి ,ఆర్మూర్ బ్లాక్ అధ్యక్షులు ఇస్సాపల్లి జీవన్ , ఆర్మూర్ ఎంపీపీ పస్కా నరసయ్య, ఆర్మూర్ మండల నాయకులు బుల్లెట్ రమేష్ దేగం ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, గోవిందపేట మాజీ సర్పంచ్ గంగాధర్ ,మూగ ప్రభాకర్ ,పిప్రి జీవన్ రెడ్డి, భూమారెడ్డి,రాజారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# యంసిపిఐ (యు) చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కామ్రేడ్ వనం సుధాకర్ ని గెలిపిద్దాం

## యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మే 13 వ తేదీన దేశ పార్లమెంట్ కు 4 వ విడుత జరుగుతున్న ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన యంసిపిఐ (యు) అభ్యర్థి కామ్రేడ్ వనం సుధాకర్ కంప్యూటర్ గుర్తుపై అన్ని వర్గాల ప్రజలు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని యంసిపిఐయు (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి పిలుపునిచ్చారు. రోజున పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శేర్ లింగం పల్లి నియోజకవర్గం హైదర్ నగర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రచార కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ ఈ 18 వ పార్లమెంటు ఎన్నికలు దేశం యొక్క దశ దిశ ను మార్చే ఎన్నికలు అని ఈ ఎన్నికల్లో విజ్ఞతతో ప్రతి ఓటర్ ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. కేంద్రం లో 10 సంవత్సరాల నుంచి అధికారం లో ఉన్న బిజెపి దేశ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా కార్పోరేట్ పరం చేసి దేశాన్ని అప్పు ల ఊబిలో కి నెట్టింది అని యావత్ పరిపాలన వ్యవస్తను నిర్వీర్యం చేసి నియంతృత్వ వ్యవస్తను నెలకొలుపు తున్న తీరు అప్రజాస్వామికంగా రాష్ట్రాల హక్కు లను హరించి ఇది కరెక్ట్ కాదు అన్న ప్రజాస్వామిక శక్తులపై ఈడి, ఐటీ, సిబిఐ సంస్థలతో దాడులను చేసి జైలు పాలు చేస్తున్న తీరు రానున్న రోజుల్లో బిజెపి ప్రజాస్వామిక రాజ్యాంగ వ్యవస్థను కూల్చి నియంతృత్వ మనువాద రాజ్యాంగ వ్యవస్థను నెలకొల్పుతామని స్పష్టంగా బహిరంగంగా ఒకే దేశం, ఒకే భాష, ఒకే ఎన్నిక, అంటూ తిండి,ఆచార వ్యవహారాలపై పైశాచిక దాడులు ఎక్కు పెడుతున్న తీరు, రాష్ట్ర విభజన హామీలను, రాష్ట్ర విభజన పై బిజెపి ద్వంద్వ విధానాలు చూసినప్పుడు ఖచ్చితంగా తెలుగు ప్రజల స్వయం ఆలోచన విధానాన్ని, స్వతంత్ర తను బ్రిటిష్ సామ్రాజ్య వాదులు గా, నైజాం కాలంలో జమీందారీ వ్యవస్థ లో బాంచెన్ కాల్మొక్తా దొర అనే రాచరికపు పాలనను తలపిస్తోంది అని ఈ మూడు నాలుగు రోజుల్లో రాష్టం పై బిజెపి దండ యాత్ర చేస్తున్నది అని అలాంటి బిజెపి ని ఓడించటమే ఈ ఎన్నికల్లో ప్రజలు చేయాల్సిన ప్రధాన కర్తవ్యం అన్నారు.బి ఆర్ యస్, కాంగ్రెస్ లు బిజెపి ట్రాప్ లో చిక్కుకొని రాష్ట్ర ప్రజల సమస్యల్ని చర్చించకుండా బూతు మాటలతో నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ అని తోడు దొంగల మాట్లాడుతున్నాయి అని ఈ పరిస్తితుల్లో నిజమైన కార్మిక బహుజన ఎజెండా బహుజన రాజ్యాధికారం కోసం నీతి నిజాయితీ గా ఎర్రజెండా ఔన్నత్యాన్ని నిలబెడుతున్న కష్టజీవుల ఎర్రజెండా యంసిపిఐ(యు) అని అలాంటి యంసిపిఐయు అభ్యర్థి వనం సుధాకర్ గారి కంప్యూటర్ గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ప్రజలు దేశానికి ఆదర్శంగా నిలువాలని యంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. హైదర్ నగర్ డివిజన్ ఎం సిపిఐ (యు) కంటెస్ట్ కార్పొరేట్ అభ్యర్థి షేక్ ఇక్రాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదంశెట్టి రమేష్, సహాయ కార్యదర్శి టీ అనిల్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులుతాంద్ర కళావతి,ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు పి భాగ్యమ్మ, బి విమల, ఏఐఎఫ్డి



డబ్ల్యు రాష్ట్ర నాయకులు గూడ లావణ్య, జి శివాని,పార్టీ నాయకులు బుసాని రవి,దేవనూర్ నర్సింహా, డి చందర్,యం రాజు, షేక్ ఫిరోజ్, ప్రవీణ్ గౌడ్, సురేష్ కుమార్, ఎండి అసిఫ్ ఖాజా , ముఖిద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఖమ్మం నగర మేయర్ నీరజ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వములో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ సరిపుడి రమాదేవి సతీష్ లు వీరికి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు జరిగిన స్థానాలల్లో ఇప్పటికె ఇండియా కూటమి మెజార్టీ లో ఉంది.దేశ ప్రధనే మహిళ లకు మంగళ సూత్రం లేకుండ చేస్తా అనడం సిగ్గుమాలిని పని గా భావిస్తున్నా.కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుంది.లక్షలాది యువత ప్రపంచన్ని ఎలుతున్నారు టెక్నాలజీ నీ తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ.దేశం లో ఏ ఒక్క ప్రాజెక్టు నిర్మించలేని ప్రభుత్వం మోడీ ప్రభుత్వం.గత పదేళ్లు అబ్బద్దలతో కాలం గడిపారు దక్షిణ భారతదేశం కి నష్టం చేశారు. అందులో తెలంగాణ కు తీవ్ర నష్టం చేశారు. అంతరగతంగా బి ఆర్ ఎస్ బిజెపి కలిసే ఉన్నాయి.కేసీఆర్ కూతురునీ జైలు నుంచి తీసుకరావాలని ప్రయత్నం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నీ దెబ్బ తీసేలాగ చెయ్యాలని కుట్రలు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటది ఎవరు కూల్చాలేరు.కేసుల కోసం బిజెపి తో లాలూచి పడుతున్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థిరంగా ఉంటుంది. ఎన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఏమి కాదు.మేనిఫెస్టో లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తాం.తొందరలోనే రైతు ఋణ మాఫి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికీ అభినందనలు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం.అనంతరం మేయర్ నీరజ మాట్లాడుతూకాంగ్రెస్ లోకి రావడం చాలా సంతోషంగా ఉంది. అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరావు తో కలిసి పనిచెయ్యడం అంటే అభివృద్ధి అనే చెప్పుకోవాలి. తుమ్మల నాగేశ్వరావు తో కలిసి ఖమ్మం నీ అభివృద్ధి పథంలో నిలుపుతాం.కాంగ్రెస్ పార్టీ లో అందరితో కలిసి పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య జిల్లా యువజన కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం మొక్కా శేఖర్ గౌడ్ సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ నగర డిప్యూటీ మేయర్ జోహర ముక్తార్ కార్పొరేటర్లు రావూరి కరుణ మలీదు వేంకటేశ్వర్లు దుద్దుకురి వేంకటేశ్వర్లు లాకావత్ సైదులు నాయక్ మహ్మద్ రఫేదా బేగం కమర్తపు మురళి చావా మాధురి పాలెపు విజయ గజ్జెల లక్ష్మి పాకలపాటి విజయ నిర్మలకొప్పెర సరిత షేక్ జాన్ బి మలీదు జగన్ రాపర్తి శరత్ కుమార్ పైడిపల్లి సత్యనారాయన మందడపు లక్ష్మి లలితా రాణి పల్లెబోయిన భారతిచంద్రం మిక్కిలినేని మంజుల నరేందర్ ముస్తఫా చోటా బాబా పాలేపు రమణ నాగుల్ మీరా చావా నారాయణరావు రావూరి సైదుబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# చేవెళ్ళ బి.అర్.ఎస్ పార్లమెంట్ అభ్యర్థి జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ఎమ్మెల్యే గాంధీ ముమ్మర ప్రచారం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బి.అర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకేపుడి గాంధీ, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కుమారుడు కాసాని వీరేశ్ హాపిజ్ పెట్ 109 డివిజన్ లో గల సాయినగర్ ,యూత్ కాలని లో 109 హపిజ్ పెట్ డివిజన్ ఇన్చార్జి బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది, ఎమ్మెల్యే గాంధీ, కాసాని వీరెష్ తో కలిసి కాలని లోని ప్రతి గడపకు అభ్యర్థి బలపర్చుటకు కార్యకర్తలతో కలిసి కరపత్రాలు పంచుతూ అందరినీ బి అర్ ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించమని కోరారు , ప్రజలనుండి మంచి స్పందన రావడం , కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి మోసబోయామని , ఈ సారి కచ్చితంగా కెసిఆర్ పార్టీ బి.అర్.ఎస్ కి ఓటు వేస్తాం అని ప్రజలు ముక్త కంఠంతో తో చెప్పడం అద్భుత స్పందన రావడం జరిగింది. ప్రచారం లో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వాల హరీష్ రావు , లక్ష్మారెడ్డి , కె .వెంకటేష్ గౌడ్ , కె.శ్రీనివాస్ గౌడ్ , మల్లా రెడ్డి , ఎన్. షేకర్ గౌడ్, ఎన్.రామకృష్ణ గౌడ్, మనోహర్ గౌడ్ ,ప్రవీణ్ గౌడ్, పవన్ గౌడ్, గంగారాం రాజు, మనోహర్ గౌడ్, సయ్యద్ సాదిక్, కంది జ్ఞానేశ్వర్, షబానా, జమ్మర్, సాబెర్, సుదీష్, భాస్కర్ గౌడ్, బాబు గౌడ్, జనార్దన్ గౌడ్, బాబు మోహన్ మల్లేష్ , దాస్, భగత్, శ్రవణ్, అమ్జత్ ఖాన్, , బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు మోహన్ ముదిరాజ్ లతో పాటు గా క్రియాశీలకకార్యకర్తలు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు , బి అర్ ఎస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ను పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని జనగామ జిల్లా కేంద్రంలోని రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కార్యాలయం లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సందర్శించి ఓటు హక్కు వినియోగాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.098-జనగామ నియోజకవర్గంలో 1441 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయన్నారు. 714 ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఇతర నియోజకవర్గ సంబంధించిన ఓటర్లు ఉన్నారన్నారు.మొత్తంగా జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను దరఖాస్తు చేసుకున్నవారు 3373 మంది ఓటర్లు ఉన్నారని నియోజకవర్గాల వారీగా ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసినందున ఈరోజు నుండి మూడు రోజులపాటు ఫెసిలిటేషన్ కేంద్రం అందుబాటులో ఉంటుందని ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునేలా అప్రమత్తం చేసేందుకు ఎలక్షన్ కమిషన్ నుండి ఎస్ఎంఎస్ పంపిస్తారని తెలియజేశారు.భారత ఎన్నికల సంఘం విజ్ఞప్తి మేరకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చినందున తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఓటర్లకు కలెక్టర్ కోరారు.కలెక్టర్ వెంట జనగామ స్టేషన్ఘన్పూర్ రిటర్నింగ్ అధికారులు ఆర్డిఓ లు కొమరయ్య, డీఎస్ వెంకన్న జనగామ ఆర్డీవో కార్యాలయం ఏవో ప్రకాష్ రావు, తాసిల్దార్ అహ్మద్ ఖాన్, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ఇంటింటి ప్రచారం

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

కొడంగల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కోడంగల్ పట్టణంలో ఆరు గ్యారెంటీల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణములోని మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డిని అత్యాదిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎమ్ గౌసన్ అధ్వర్యంలో మాజీద్ దగ్గర ఓటర్లను కలాల్ వీధి, తదితరి కాలనీలో కరపత్రాలతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వివరించారు. ఈ కార్యక్రమం లో టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము,వైస్ ఛార్మెన్ ఉషారాణి,శివకుమార్, మురారి,ఆసిఫా?న్,రాము,హమీద్ పాల్గొన్నారు.



# లంబాడీల ఆత్మీయ సమ్మేళనం

ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి

పదేళ్ల బిఆర్ఎస్ దుర్మార్గ పాలన ను అంతమందించిన ప్రజల దేశంలో అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఏర్పడిందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం మనసురాబాద్ డివిజన్ హయత్ నగర్ డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో వందలాదిగా జనం తరలిరాగా వీరన్న గుట్ట నుంచి హయత్ నగర్ ఓల్డ్ విలేజ్ మీదుగా బంజారా కాలనీ వరకు ప్రచారం నిర్వహించారు. హయత్ నగర్ స్వామి శంకర్ ఫంక్షన్ హాల్ లో లంబాడీల ఆత్మీయ సమ్మేళనం లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా మహిళల వేషధారణలో సునీత మహేందర్ రెడ్డి నృత్యం చేశారు. ఈ సందర్భంగా హస్తినాపురం డివిజన్ చెందిన పలువురు నాయకులు మధుయాష్కి గౌడ్ సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. కేంద్రంలో రాష్ట్రంలో, కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటే అభివృద్ధి వేగమవుతుందన్నారు. మరోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తారని, రాజ్యాంగాన్ని రద్దు చేసి నిరంకుశ పాలన తీసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రానికి మోడీ సర్కారు ఏమీ చేయలేదని.. ఒక్క ఐఐటి, ఐఐఎం, యూనివర్సిటీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తదితర ఒక్క ప్రాజెక్టు కూడా తెలంగాణకు ఇవ్వలేదని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ తాను ఎలాగూ గెలవలేదన్న బాధతో పరోక్షంగా బిజెపికి మద్దతు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఐదు న్యాయ గ్యారంటీలు దేశ ప్రజలను ఆకట్టుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రతి మహిళకు లక్ష రూపాయలు సహాయం, నిరుద్యోగ యువతకు ఏడాదికి లక్ష రూపాయలు సహాయం, కార్మికులకు కనీస వేతనం రోజు రూ. 400, రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని తమ మేనిఫెస్టోలో పెట్టామన్నారు. కులగణను చేపట్టి వెనుక బడిన వర్గాలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని రాహుల్ గాంధీ లక్ష్యం అన్నారు. దేశ ప్రజలందరూ సంక్షేమం కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఐదేళ్లు ప్రజలకు సేవ చేస్తానన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ





ఇళ్లను రేవంత్ రెడ్డి సర్కారు మంజూరు చేస్తుందని, వాటిని ఇల్లు లేని వారందరికీ దక్కేలా తాను చూస్తాను అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున ఎంపీగా తనని గెలిపిస్తే ప్రత్యేక నిధులు తీసుకువస్తానని ఆమె పేర్కొన్నారు . జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేసిన అనుభవంతో ఇక్కడి సమస్యలను తనకు తెలుసని, పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎల్బీనగర్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రామ్ రెడ్డి టి పి సి సి ప్రతినిధి చక్కెర ప్రభాకర్ రెడ్డి , కార్పొరేటర్ సుజాత నాయక్ కాంగ్రెస్ నేత ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ వజీర్ ప్రకాష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు చిన్నగోని రవి, బుడ్డ సత్యనారాయణ, మాజీ డివిజన్ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, గజ్జి శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, కళ్లెం సుజాత రెడ్డి, దేరంగుల కృష్ణ, నల్ల రఘుమారెడ్డి, కాంగ్రెస్ చెందిన వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటు ప్రక్రియ ప్రారంభం

ఖమ్మం/అక్షిత బ్యూరో :

శుక్రవారం నుండి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ చేపట్టినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. శుక్రవారం రిటర్నింగ్ అధికారి స్థానిక సహకార నగర్ లో పర్యటించి అక్కడ నిర్వహించబడుచున్న హెూం ఓటింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం 85 సంవత్సరాలు పైబడిన వారికి దివ్యా%శీ%గులు ఎవరైతే ఓటుహక్కు వినియోగానికి పోలింగ్ కేంద్రానికి రాలేక పోతారో అట్టి వారికి వారి ఇంటి వద్దకే వచ్చి ఓటుహక్కు కల్పిస్తున్నట్లు తెలిపారు. మొబైల్ పోలింగ్ కేంద్రం ద్వారా పోస్టల్ బ్యాలెట్ పద్దతిన హెూం ఓటింగ్ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ నుండి 166 మంది సీనియర్ సిటీజేన్స్ 183 మంది దివ్యా%శీ%గులు 206 మంది ఎస్సెన్షియల్ సర్వీసెస్ వారికి, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ కి సంబంధించి 111 మంది సీనియర్ సిటీజేన్స్ 188 మంది దివ్యా%శీ%గులు 109 మంది ఎస్సెన్షియల్ సర్వీసెస్ వారు మధిర అసెంబ్లీ సెగ్మెంట్ కి సంబంధించి 190 మంది సీనియర్ సిటీజేన్స్ 217 మంది దివ్యా%శీ%గులు 123 మంది ఎస్సెన్షియల్ సర్వీసెస్ వారు వైరా అసెంబ్లీ సెగ్మెంట్ల కి సంబంధించి 205 మంది సీనియర్ సిటీజేన్స్ 92 మంది దివ్యా%శీ%గులు 113 మంది ఎస్సెన్షియల్ సర్వీసెస్ వారు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కి సంబంధించి 220 మంది సీనియర్ సిటీజేన్స్ 226 మంది దివ్యా%శీ%గులు 155 మంది ఎస్సెన్షియల్ సర్వీసెస్ కి చెందిన మొత్తంగా 2504 ఓటర్ల నుండి 12డి ద్వారా దరఖాస్తు స్వీకరించి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. 49 రూట్లు 50 బృందాలను ఏర్పాటు చేసినట్లు శుక్రవారం నుండి ఈ నెల 8 వరకు ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ఆయన అన్నారు. హెూం ఓటింగ్ కు ముందస్తుగా షెడ్యూల్ రూపొందించి అట్టి షెడ్యూల్ సంబంధిత ఓటర్ పోటీచేసే అభ్యర్థులకు ముందస్తుగా సమాచారం అందజేస్తున్నట్లు ఆయన అన్నారు. షెడ్యూల్ ప్రకారం హెూం ఓటింగ్ కు వెళ్లిన సందర్భంలో ఒకవేళ ఓటరు అందుబాటులో లేకపోతే, రెండోసారి సమాచారం ఇచ్చి ఇంటికి వెళ్లి ఓటింగ్ చేపడతామన్నారు. రహస్య ఓటింగ్ కు ఎక్కడ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఏరోజుకారోజు పోలైన పోల్ కానీ పోస్టల్ బ్యాలెట్లను సంబంధిత సహాయ రిటర్నింగ్ అధికారికి అందజేస్తారని సహాయ రిటర్నింగ్ అధికారి పూర్తి భద్రతతో వాటిని భద్రపరుస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్ స్వామి అధికారులు తదితరులు వున్నారు.



# మన గెలుపు చరిత్రలో నిలవాలి

-గత ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందించారు

-కేసీఆర్ నాయకత్వంలో వందేళ్ల అభివృద్ధిని పదేండ్లలోనే సాధించాం

-బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ, తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ, ఎంపీ వద్దిరాజు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రజల ఆశీర్వాదంతో కార్యకర్తలు నాయకుల కృషితో నేను సాధించబోయే విజయం చరిత్రలో నిలిచిపోవాలని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని బీఆర్ఎస్ భవన్లో కార్పొరేషన్లోని వివిధ డివిజన్ల స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపులో కార్యకర్తలదే ప్రధాన పాత్ర అన్నారు. నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి గెలుపు సాధించాలని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ సారథ్యంలో కేవలం పదేండ్లలోనే వందేండ్ల అభివృద్ధిని సాధించుకున్నామని అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేసిన ఉచిత హామీలు అమలు వీలుకాని వాగ్దానాలతో ప్రజలు నమ్మి నిలువునా మోసపోయారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా దేశంలో మరెక్కడా లేని విధంగా అనేక బృహత్తర సంక్షేమ పథకాలు అమలుచేశామని నామ అన్నారు. దేశానికే ఆదర్శవంతమైన పథకాలు అమలుచేసిన చరిత్ర ఒక్క కేసీఆర్కే దక్కుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ను నమ్మి మోసపోయామని కేవలం ఐదు నెలలల్లోనే గుర్తించారని అన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ మహిళలలకు రూ. 2500 లు కళ్యాణ




లక్ష్మి పథకంలో తులం బంగారం తదితర పథకాలన్నీ నీరుగారి పోయాయని అన్నారు. కేసీఆర్ హయాంల రెప్పపాటు కూడా పోని కరెంట్ ప్రస్తుతం కరెంట్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల గెలుపు కాంగ్రెస్కు గుణపాఠం కావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్కుమార్, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆర్జేసీ కృష్ణ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తో పలువురు కార్పొరేటర్లు బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ రైతాంగానికి నిరుపేద ప్రజలకు తీరని లోటు అంజన్ మరణం

కొడంగల్,అక్షిత ప్రతినిధి :

కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో అతుల్ కుమార్ అంజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించినా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంఅతుల్ కుమార్ అంజన్ మే మూడో తారీకు వేకువజామున మూడు గంటల 20 నిమిషాలకు మరణించారు. ఇటీవల అనారోగ్యంతో సంవత్సర కాలం పాటు బాధపడుతున్నారు. ఈరోజు ఉదయం ప్రైవేట్ హాస్పిటల్ లో మరణించారు. అతుల్ కుమార్ అంజన్ విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో క్రియాశీలకమైన పాత్ర నిర్వహించారు.వారిది కమ్యూనిస్టు పార్టీ కుటుంబం. అతుల్ కుమార్ అంజన్ తండ్రి డాక్టర్, తల్లి టీచర్గా పని చేసారు.1970 దశకంలోనే ప్రతిష్టాత్మకమైన లక్నో యూనివర్సిటీలో అధ్యక్షుడిగా ఎన్నికై 2 సంవత్సరాల కాలం పని చేశారు. 1978లో పంజాబ్ రాష్ట్రంలో లూధియానాలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడిగా ఎన్నికై రెండు పర్యాయాలు కొనసాగారు. అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శిగా, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడిగా సుదీర్ఘకాలం కొనసాగారు. విద్యార్థి దశలోనే అతుల్ కుమార్ అంజన్ నాయకత్వంలో ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ లలో, కాలేజీలలో ఒకే రకమైన విద్యను విద్యార్థులకు అందించాలి ఎలాంటి తేడా ఉండటానికి వీల్లేదు అంటూ బెనారస్ నుండి డెహ్రాడూన్ వరకు సైకిల్ యాత్ర నిర్వహించారు. డెహ్రాడూన్ లో ధూన్ స్కూలుని గెరావ్ చేయటం వల్ల పోలీసు లాటి దెబ్బలకు తీవ్రంగా గాయపడ్డారు. జాబ్ లేదా జైల్ అన్న డిమాండ్ పై దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థి యువకుల ఆందోళనలో అతుల్ కుమార్ అంజన్ ప్రముఖమైన పాత్ర నిర్వహించారు. అఖిల భారత



కిసాన్ సభ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ స్వామినాథన్ కమిషన్ లో సభ్యుడిగా కొనసాగారు. వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడికి 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలని చేసిన డాక్టర్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని సుదీర్ఘకాలం దేశవ్యాపితంగా రైతాంగ ఉద్యమాన్ని నిర్మించటంలో కీలకమైన పాత్ర వహించారు. మంచి వక్తగా ఐక్య ఉద్యమాలలో పోరాటాలలో పలువురిని ఇట్టే ఆకర్షించేవాడు. పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం కావాలని రైతుల రుణ మాఫీ చట్టం కావాలని ప్రధానమైన ఈ డిమాండ్లపై సాగిన ఉద్యమాలలో అగ్రగామి పాత్ర వహించారు .రైతు వ్యతిరేక మూడు కేంద్ర చట్టాలను కేంద్ర పాలకులు మోడీ రైతాంగానికి క్షమాపణ చెప్పి వెనక్కి తీసుకునే అంతవరకు మడిమె తిప్పని పోరాటంలో క్రియాశీలకంగా పని చేశారు. అనారోగ్యంతో గత సంవత్సరం కాలంగా బాధపడుతూ ఈరోజు చనిపోయారు . అఖిల్ కుమార్ అంజన్ గారికి జోహార్లు వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు భీమేష్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ నాయక్, అనిల్, భీమ్యా నాయక్, శివ నాయక్, రమేష్, గోపాల్, సంజు, పాండ్యా, సంతోష్, నరేష్, రవి, గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...

జనగామ, అక్షిత ప్రతినిధి:



శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈవీఎంలకు సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియను వివిధ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 14 భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో 39 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అదేవిధంగా వరంగల్ 15 ఎస్సీ నియోజకవర్గంలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున బ్యాలెట్ యూనిట్లను అదనంగా ఏర్పాటు చేయవలసి వచ్చిందని వివరించారు.అందుకొరకు భారత ఎన్నికల కమిషన్ నుండి వచ్చిన ఈవీఎంలను సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి కేటాయింపులను చేపడుతున్నామన్నారు.జనగాం నియోజకవర్గంలోని 278 పోలింగ్ కేంద్రాలకు గాను 125 శాతం చొప్పున బ్యాలెట్ యూనిట్లు 695 కేటాయించడం జరిగిందని, అదేవిధంగా ఘన్పూర్ స్టేషన్ నియోజకవర్గానికి 295 పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు 125 శాతం చొప్పున 738 కేటాయించడం జరిగిందని, పాలకుర్తి నియోజకవర్గం లో 296 పోలింగ్ కేంద్రాలకు 125 శాతం చొప్పున 740 బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగిందన్నారు. మొత్తంగా 869 పోలింగ్ కేంద్రాలకు 2173 బ్యాలెట్ యూనిట్లు కేటాయించామన్నారు. అంతేకాకుండా 181 బ్యాలెట్ యూనిట్లు రిజర్వులో కూడా ఉంచామన్నారు.ఈ సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు కాంగ్రెస్ ప్రతినిధి బి భాస్కర్, బిఆర్ఎస్ ప్రతినిధి రావెల రవి, బిజెపి ప్రతినిధి ఏ. విజయభాస్కర్, బీఎస్పీ ప్రతినిధి ఎం. చంద్రశేఖర్, టిడిపి ప్రతినిధి టి.అజయ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ ఏవో రవీందర్, ఎన్నికల సెక్షన్ తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది బాలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# త్యాగాల చరిత్ర కలిగిన సిపిఎం అభ్యర్థికి ఓటు వేసి గెలిపించండి



నాంపల్లి, అక్షిత న్యూస్:

పార్లమెంటు ఎన్నికలలో కులాల పేర మతాలపేరా ఓట్లు అడుగుతూ ప్రజలను చీల్చే కుట్రలకు పాల్పడుతున్న పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. నాంపల్లి మండలం మహమదాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తూ త్యాగాల చరిత్ర గలిగిన సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ కి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయమని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ భారతదేశానికి తలమానికంగా ఉన్న రాజ్యాంగాన్ని తొలగించాలని రిజర్వేషన్లు తీసివేయాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని అనేక సందర్భాల్లో మంత్రులు బహిరంగంగా రాజ్యాంగాన్ని తొలగిస్తాం రిజర్వేషన్లు తొలగిస్తామని ప్రకటనలు చేయడానికి ప్రజలు గమనించాలని అలాంటివారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.అలవి గాని హామీలు ఇచ్చి ఎన్నికల్లో లబ్ధి పొంది అధికారంలోకి వచ్చిన పార్టీలు వాగ్దానాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని లేని పక్షంలో వారి నిజస్వరూపం బయటపడే రోజు వస్తుందని అన్నారు. ఎన్నికలలో కోట్లాది రూపాయల ఖర్చుపెట్టి పదవులను పొంది పదవులచే కాంట్రాక్టుల ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించుకోవడానికి రాజకీయాలను వ్యాపారాలుగా మలుచుకోవడం జరుగుతుందని అలాంటి వాటిని నిశితంగా ప్రజలు గమనించాలని కోరారు. పేదల కు నేటికీ సరియైన ఇండ్లు లేవని రోడ్లు లేవని అనేక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితులు ప్రజలు తెలిపారని అన్నారు. పేద ప్రజల పక్షాన పోరాడి గత 30 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలలో ఉంటూ చురుకైన పాత్ర పోషిస్తున్న మహమ్మద్ జహంగీర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కమ్యూనిస్టులు వామపక్షాలు ఐక్యంగా కలిసి ముందుకు పోయినప్పుడే ప్రజల సమస్యల పరిష్కారం జరుగుతాయని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ , ఖమ్మంపాటి శంకర్, నాయకులు కర్నే వెంకన్న కొమ్ము లక్ష్మయ్య ముఖేష్ వెంకటయ్య యాదగిరి అందాలు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి కోసం భర్తను గొలుసులతో కట్టేసిన భార్య

అక్షితన్యూస్ ఘట్కేసర్ శుక్రవారం 3

ఆస్తి కోసం కట్టుకున్న భర్తను గొలుసులతో కట్టేసింది ఓ మహిళ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలోని అంబేద్కర్ నగర్లో చోటుచేసుకుంది భారతి (45) రెండు ప్లాట్ల విషయంలో తన భర్త పత్తి కృష్ణ(50)తో కొన్ని రోజులుగా



గొడవ పడుతోంది భర్త పేరు మీద ఉన్న ప్లాట్ ను తమ పేరు మీద రాయాలని భర్తకు నరకం చూపించింది వీళ్లకు నలుగురు పిల్లలు భార్య టార్చర్ భరించలేక అతడు ఇల్లు విడిచి పారిపోయాడు ఏడాది తర్వాత ఇటీవల అతన్ని గుర్తించి ఇంటికి తీసుకొచ్చి గొలుసులతో బంధించింది విషయం తెలుసుకున్న పోలీసులు అతన్ని హాస్పిటల్కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు...

# సిపియం అభ్యర్థి గెలుపుకై జరిగే రోడ్ షో జయప్రదం చేయండి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భువనగిరి పార్లమెంటు సిపియం అభ్యర్థి యండి జహాంగిర్ గెలుపును కాంక్షిస్తూ 6వ తేదిన రామన్నపేట మండల కేంద్రంలో జరిగే సిపియం రోడ్ షో ను జయప్రదం చేయాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు.స్థానిక సిపియం కార్యాలయంలో జరిగిన మండల కమిటి సమావేశంలో మాట్లాడుతూ నిస్వార్థంగా, నిరాడంబ రంగా 35 సంవత్సరాల నుండి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న సిపియం అభ్యర్థి యండి జహాంగిర్ కు రామన్నపేట ప్రాంత ప్రజలు అత్యదిక ఓట్లు వేసి ఆశీర్వదించాలని అన్నారు. సాగునీరు,భూ సమస్య, విద్యా, వైద్యం అనేక సమస్యలపై ప్రజలను కూడగట్టి పోరాటం నడిపిన వ్యక్తిని పార్లమెంటుకు పంపించాలని అన్నారు.6వ తేదిన రామన్నపేటలో జరిగే రోడ్ షో కు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,నాయకులు వనం ఉపెందర్,కూరెళ్ళ నర్సింహచారి,బోయిని ఆనంద్,బల్గూరి అంజయ్య, వైస్ యంపిపి నాగటి ఉపేందర్,కల్లూరి నగేష్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్,బావండ్లపల్లి బాలరాజు,యండి రషీద్,తొలుపునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హన్మకొండ ఆర్డీఓ కార్యాలయంలో, ఎల్ బి కళాశాలలో పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది కొరకు ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు.

# ప్రజల దాహార్తిని తీర్చలేక పోతున్న చలివేంద్రాలు

**అక్షితన్యూస్ ఘట్కేసర్ శుక్రవారం3**

ఇటీవల ఘట్కేసర్ మండల్ చౌదరిగుడా నల్ల నరసింహారెడ్డి కళాశాల వారి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఎండలు తీవ్రంగా ఉన్న కారణంగా ప్రజలకు దాహార్తిని తీర్చడం కోసం ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రంలో నీళ్ల కుండలు లేవు నీళ్ల కుండలు ఉన్న అందులో నీళ్లు లేకపోవడం బాధాకరం మరి ఎందుకు ప్రారంభించారరో పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు వ్యవహరిస్తున్నారు నల్ల నరసింహ రెడ్డి కళాశాల యజమాన్యం ఇప్పటికైనా స్పందించి కుండలో నీళ్లు ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీర్చాలని వాళ్లు కోరుకుంటున్నారు.




# కారే రావాలి.. సారే కావాలి..

## ఇద్దరు మంత్రులు ఉన్నా నీళ్లు ఇవ్వలేదు
## రెండు పంటలకు నీళ్ళిచ్చిన భగీరథులు
## కేసీఆర్, మీరే అంటూ కితాబు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



పెన్ పహాడ్ మండలం దూపహాడ్ లో మాజీ మంత్రి,ఎమ్మేల్యే జగదీష్ రెడ్డి తో మహిళల సంభాషణ.ఆరు వ్యారంటీలను నమ్మి మోసపోయాం.మళ్లీ కేసీఆర్ సారే రావాలి.. మా లాంటి వారికి మంచి చెయడం లో కేసీఆర్ లాంటి మొనగాడు లేడు.ఆయన లేకపోతే బువ్వ లేదు .ఆయన నేతృత్వం లోని బిఆర్ఎస్ పాలన లో రెండు పంటలు పండించుకున్నం. ఇప్పుడు మా లిఫ్ట్ ను పట్టించుకున్న నాదుడే లేడు.ప్రభుత్వమే చెప్పిందని పంటలు వేస్తె అవి కాస్తా ఎండిపోయినవి. ఇద్దరు మంత్రులు ఉన్నా ఉపయోగం లేదు.. వాళ్లకు ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే లేదు. మీరు మంత్రి గా ఉన్నప్పుడు మా కంటే ఎక్కువగా కాలువల పై తిరిగి మా చివరి భూములలో కాలేశ్వరం నీళ్ళు పారించారు.. ప్రస్తుతం రైతు బందు రాలేదు. మళ్ళీ మోసపోము. గులాబి జెండా నే మాకు అండ అంటూ సంభాషణ సాగింది. పెన్ పహాడ్ మండలం దూపహాడ్ లో లోక్ సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామంలోకి ఇంటింటి ప్రచారానికి వెళ్లిన జగదీశ్ రెడ్డి ని చూసిన మహిళలు మూకుమ్మడిగా వచ్చి ప్రస్తుత ప్రభుత్వంలో తమ పడుతున్న ఇబ్బందులను గోడును వెలబోసుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మది బిక్షం మండల పార్టీ అధ్యక్షుడు యుగంధర్ రావు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చెస్ విశ్వ విజేతలను భారత్ కు అందించడమే లక్ష్యం .. అరుణ్ జూపల్లి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**




చెస్ క్రీడలో విశ్వవిజేతలను భారత్ కు అందించడమే ఇండియన్ చేస్ మాస్టర్స్, ఏకగ్రా చెస్ అకాడమీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని సోషల్ యాక్టివిస్ట్, కొల్లాపూర్ రత్నగిరి ఫౌండేషన్ వైస్ చైర్మన్ అరుణ్ జూపల్లి అన్నారు. ఈరోజు హైదరాబాద్ బేగంపేట్లోని ఇండియన్ చెస్ మాస్టర్స్ సెంటర్లో గ్రాండ్ మాస్టర్స్ కోచింగ్ క్యాంపును ప్రారంభిస్తూ ఆయన హైదరాబాద్ లో ఇలాంటి శిక్షణా శిబిరాలనునిర్వహిస్తూ పిల్లలకు, విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చి భవిష్యత్ తరాల గ్రాండ్ మాస్టర్లుగా వారిని రూపుదిద్దుతున్నారని చెప్పారు.భారతీయులు కనిపెట్టిన చదరంగం క్రీడ ప్రపంచంలో తెలివైన ఆటగా ప్రసిద్ధికెక్కిందని చేస్తో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, జ్ఞాపకశక్తి పెరుగుతాయని అరుణ్ జూపల్లి అన్నారు. పిల్లలకు శిక్షణ ఇచ్చేందుకు గాన ప్రత్యేకించి చెన్నయ్ నుంచి వచ్చిన 13వ ఇండియన్ గ్రాండ్ మాస్టర్ దీపన్ చక్రవర్తి మాట్లాడుతూ..చేసే అన్ని వయసుల వారు ఆడే క్రీడా అని ఈ ఆట లో వారికి తగిన మెళకువలు సూచనలు ఇస్తే వారు రానున్న రోజుల్లో మేటి క్రీడా కారులుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలను సాధించే లా తీర్చి దిద్దడం తన ధ్యేయమని చెప్పారు.ఇండియన్ చేసే మాస్టార్స్ కోచ్ చైతన్య సురేష్ మాట్లాడుతు తమ దగ్గర శిక్షణ పొందిన పిల్లలు "వివిధ కాటగిరిలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా జాతీయ స్థాయి చదరంగం పోటీలకు ఎంపికవుతున్నారని చెప్పారు. ఏకగ్రా చెస్ అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ-గ్రాండ్ మాస్టర్ శిక్షణా శిబిరం ఈ రోజు నుంచి12వ తేదీ వరకు తమ రెండు సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని అన్నారు.ఇంతవరకూ తెలంగాణ మొత్తంలో ఎక్కడ గ్రాండ్ మాస్టర్ శిక్షణా శిబిరం నిర్వహించలేద ని మొట్ట మొదటిసారిగా హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామని గ్రాండ్ మాస్టర్ దీపాన్ చక్రవర్తి చెన్నయ్ తర్వాత ఇక్కడే శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని గ్రాండ్ మాస్టార్లుగా ఎదగాలని ఆకాక్షించారు.హైదరాబాద్ క్రీడాకారులు గ్రాండ్ మాస్టార్లుగా ఎదగడానికి ఇది అద్భుత అవకాశమని, ఇక్కడ వున్న పిల్లలు చెస్ లో వరల్డ్ చాంపియన్షిప్ సాధించాలని యువనటుడు మహమ్మద్ సోహేల్ అన్నారు. యువ చెస్ క్రీడాకారిణి అన్య రంగినేని మాట్లాడుతూ తాము ఎదగడానికి ఇక్కడి కోచ్ లు తమ సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. ఇండియన్ చెస్ మాస్టర్స్ మేనేజింగ్ డైరెక్టర్ స్రవంతి గుమ్మడి మాట్లాడుతూ.. తెలంగాణలో మరిన్ని టోర్నమెంట్లను నిర్వహించడం ద్వారా ఎరగైసి అర్జున్ లాంటి అసాధారణ ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ విజయాల బాటలో నడిపించగలమని విశ్వసిస్తున్నాం అన్నారు.

